తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | గురువారం 13 మార్చి 2025 | పేజీలు-16

## బురాన్ పూర్‌లో ఘనంగా పోచమ్మ బోనాలు

**బొంరాస్ పేట, మార్చి 12( ప్రజాజ్యోతీ):**



మండల పరిధిలోని బురాన్ పూర్ గ్రామశివారులో వెలసిన పోచమ్మ తల్లి బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రతి ఏటా మహాశివరాత్రి పర్వదినం తర్వాత పోచమ్మ అమ్మ వారికి బోనాలతో నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం అని గ్రామస్తులు తెలిపారు. ఇటీవల చందాలు పోగు చేసి ఆలయం లోపల పరిసరాల్లో మరమ్మత్తులు జరిపారు.సాయంత్రం విద్యుత్ దీపాల కాంతుల మధ్య అమ్మవారికి మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు.

# బాల్య వివాహాల రహిత జిల్లాగా మెదక్ జిల్లాను తీర్చిదిద్దాలి. కలెక్టర్

- సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకం
- మహిళలు సమానత్వంతో పాటు ఐక్యత కలిగి ఉండాలి
- వ్యాపార, వృత్తి, ఉపాధి రంగాల్లో మహిళల గణనీయాభివృద్ధి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి )12, మార్చి -2015,**

బాల్య వివాహాల రహిత జిల్లాగా మెదక్ జిల్లాను తీర్చిదిద్దాలని ఇందుకుగాను సంబంధిత శాఖల సమన్వయం చాలా అవసరమని మహిళా దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హితవు పలికారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, జడ్పీ సీఈవో ఎల్లయ్య, డి డబ్ల్యూ హైమావతి, అడిషనల్ డిఆర్డిఓ సరస్వతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ విజయలక్ష్మి, ఎస్సీ సంక్షేమ అధికారిని శశికళ, గిరిజన సంక్షేమ అధికారిని, నీలిమ , మెప్మా పీడీ ఇందిరా, సిడబ్ల్యుసి చైర్మన్ ఉప్పలయ్య, లతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా మహిళా మణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు సంఘటితంగా పోరాడాలని మన దేశ ప్రధానిగా పనిచేసిన ఇందిరా గాంధీ ఒక మహిళనని మహిళలందరూ ఉన్నత పదవులు అధిరోహిస్తూ రాణిస్తున్నారన్నారు మనదేశంలోనే కాకుండా ప్రపంచ దేశాలలో మహిళా సాధికారత దిశగా ముందుకు పోతుందని తెలిపారు. 80 శాతం వరకు మహిళలే జిల్లా అభివృద్ధికి తోడ్పాటునంది స్తున్నారని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధిలో వారి కృషి ఎంతో ఉందన్నారు.ఇదే స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. వరకట్న, గృహహింస కేసులు అరికట్టడానికి నడుం బిగించాలన్నారు. మహిళలు ఇంటా, బయట సమానత్వంతో పాటు ఏకత్వంతో జీవితంలో ముందుకు వెళ్ళాలన్నారు. బాలికలు అంటే చిన్నచూపు చూడటం మానేయాలన్నారు. ఆడ, మగ మధ్య వ్యత్యాసం చూడకూడ దన్నారు. వ్యాపార, వృత్తి, ఉపాధి రంగాల్లో మహిళ పాత్ర గణనీయమని, మహిళలు ఆర్థికాభివృద్ధి కలిగి ఉండాలని, ప్రతి ఆడపిల్లను తమ తల్లితండ్రులు ఖచ్చితంగా చదివించాలని, వారికి అండగా నిలవాలని, అదే విధంగా మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వ్యక్తిగత, ఉద్యోగరీత్యా జీవితంలో సమతుల్యత పాటించాలని తెలిపారు. మహిళా దినోత్సవ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ మహిళా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అనేక అవకాశాలు కల్పిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. రాచరిక వ్యవస్థ లో కూడా మహిళలకు సముచిత స్థానం ఉండేదని, సమాన పనిగంటలు సమాన వేతనం గురించి గతంలో సంఘటిత పోరాటమే ఈనాటి స్ఫూర్తిదాయకమని తెలిపారు మహిళా సాధికారత దిశగా ముందుకు పోవాలన్నారు.

- మిగతా2లో

## గుట్టలను మింగేస్తున్న మట్టి దోపిడీ దొంగలు కళ్ల ముందు గుట్టలు కరిగిపోతున్నా తమకేమీ పట్టనట్లుగా అధికారులు

**- మూడు జేసీబీలు, ఆరు టిప్పర్లు అన్న చందంగా మట్టి మాఫియా**

**శామీర్ పేట్, మార్చి 13,(ప్రజాజ్యోతి)**

మేడ్చల్ జిల్లా, మూడుచింతలపల్లి మండల చుట్టుపక్కల గ్రామాల పరిధిలో మట్టి దోపిడీ యథేచ్ఛగా కొన సాగుతోంది. సహజంగా ఆవరించి ఉన్న గుట్టలను మట్టి మాఫియా తవ్వి తరలించుకపోతోంది. దీంతో మండల కేంద్రం చుట్టుపక్కల ఉన్న పెద్ద పెద్ద గుట్టలు తరిగిపోయి కనుమరుగయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. రాత్రి సమయంలో నిత్యం మట్టిని తరలిస్తున్నా, అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. జేసీబీ, టిప్పర్ యజమానులు మామూళ్లతో అధికారులను మచ్చిక చేసుకోవడంతో కళ్ల ముందు గుట్టలు కరిగిపోతున్నా తమకేమీ పట్టనట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. మండలంలో మట్టి దోపిడీ మూడు జేసీబీలు, ఆరు టిప్పర్లు అన్న చందంగా కొనసాగుతోంది. జేసీబీ, టిప్పర్ యజమానులు ముఠాగా ఏర్పడి గుట్టలను మాయం చేస్తున్నారు. జేసీబీలతో ఇష్టానుసారంగా గుట్టలను తవ్వి విలువైన మొరం మట్టిని టిప్పర్ ల ద్వారా రియల్ ఎస్టేట్ వెంచర్లకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ ముఠాలో కొందరు కింది స్థాయి అధికారులు ఉండటంతో వీరి ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుంది. బలంగా మాఫియా నెట్‌వర్క్.. మట్టి దోపిడీకి పాల్పడుతున్న మాఫియా తమ నెట్ వర్క్ ను బలంగా తయారు చేసుకున్నారు. ఎవరికి అనుమానం రాకుండా ఉండాలని రోజు ఒక గుట్ట దగ్గర నుంచి మట్టిని తరలిస్తూ ఎవరైనా అధికారులు గానీ, విలేకరులు గాని అటువైపు వస్తే వెంటనే తమ అనుచరుల ద్వారా సమాచారం తెలుసుకొని అప్రమత్తం అవుతున్నారు. ఎవరైనా కొత్తవారు గాని, పాత్రికేయులు గాని మట్టి తవ్వే దగ్గరికి వస్తే వారిని మాటల్లో పెట్టి తప్పు దోవ పట్టిస్తున్నారు. దీన్ని బట్టి చూస్తే ఎలాంటి అనుమతులు లేకుండానే మట్టి దోపిడికి పాల్పడుతున్నారని తెలుస్తోంది. ముఖ్యంగా మండల పరిధిలోని లింగాపూర్ తండా రెవిన్యూ పరిధి (శిల్పా వెంచర్) సమీపంలో ఉన్న గుట్టలను సైతం తవ్వి మట్టిని తరలించుకెళ్తున్నారు. ఈ తతంగం నిత్యం కళ్ళముందే జరుగుతున్నా, గుట్టలన్నీ కరిగిపోతున్న సంబంధిత రెవెన్యూ, మైనింగ్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మట్టి దోపిడీపై పాత్రికేయులు అధికారులను వివరణ కోరినప్పుడు మాత్రం వారి




హెచ్చరికలతో మట్టి మాఫియా రెండు రోజులు తరలింపు పనులకు బ్రేక్ చేస్తున్నారు. ఆ తర్వాత మళ్లీ యధావిధిగా తవ్వుకుపోతున్నారు. తవ్వకాలు జరిపిన మట్టి మాఫియా తాజాగా మంగళవారం రాత్రి మళ్లీ గుట్ట పై తవ్వకాలు చేపట్టారు. మట్టి మాఫియా మీడియా వారిని పలు రకాలుగా మచ్చిక చేసుకొని వార్తలు రాయకుండా చూసుకుంటున్నారని, అందుకే మట్టి దోపిడిపై చాలా వరకు మీడియాలో వార్తలు రావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మండలంలో మట్టి దోపిడీని అరికట్టి సహజ వనరులను కాపాడడానికి జిల్లా కలెక్టర్ చొరవ చూపి కఠినంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు. కఠిన చర్యలు తీసుకొంటాం లింగాపూర్ తండా సమీపంలోని గుట్టలపై ఎవరైనా మట్టి తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటాం. ఇకనుంచి నిరంతరం పర్యవేక్షణ చేస్తాం. మట్టి తరలింపు ఉంటే కేసులు నమోదు చేస్తాం. లింగాపూర్ తండా గుట్టపై నిఘా పెడతాం. వెంకటనర్సింహా రెడ్డి,తహశీల్దార్, మూడుచింతలపల్లి.

# బాల్య వివాహాల రహిత జిల్లాగా మెదక్ జిల్లాను తీర్చిదిద్దాలి. కలెక్టర్

-మొదటిపేజీ తరువాయి

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఎంతగానో అలరించాయి. ఐడీఓసీని నిత్యం పరిశుభ్రంగా ఉంచుతున్న మహిళా శానిటేషన్ సిబ్బందిని, మహిళా పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సత్కరించి, బహుమతులు అందజేశారు. అదేవిధంగా వివిధ శాఖలకు చెందిన మహిళా అధికారులను, ఉత్తమ మహిళా ఉద్యోగులను ప్రశంసాపత్రాలతో పాటు బహుమతులను ప్రదానం చేశారు. ఇందిరా గాంధీ స్టేడియంలో ప్రత్యేకంగా క్రీడలు నిర్వర్తించడం జరిగింది.ఆ క్రీడలలో గెలిచిన వారికి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓలు స్వరూప హేమ భార్గవి వెంకటరమణ పద్మలత జిల్లాలోని ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు,



సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యా సంస్థలో మౌలిక సౌకర్యాల కల్పనకు కెరియర్ టెక్నాలజీ సంస్థ కృషి హర్షనీయం





**- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**- పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కెరియర్ టెక్నాలజీ వారియర్స్ ఆధ్వర్యంలో మౌలిక వసతుల కల్పన**

**సంగారెడ్డి, మార్చి 12, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక వసతుల కల్పనకు ప్రైవేటు సంస్థలు భాగస్వాములు కావడం ఆశించదగ్గ విషయమని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం పోతిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో కెరియర్ టెక్నాలజీ సంస్థ సిబ్బంది పాఠశాలలను దత్తత తీసుకొని పాఠశాలలు వివిధ మౌలిక వసతుల కల్పన కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల విద్యాసంస్థల రూపురేఖలు మారుతాయి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని నిరుపేద విద్యార్థుల సంక్షేమం కోసం ప్రైవేట్ సంస్థల యాజమాన్యం సిబ్బంది కృషి చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రైవేట్ సంస్థల తోడ్పాటు అందించడం వల్ల నిరుపేద విద్యార్థులు ఉన్నత విద్య చదువుకునే అవకాశం కలుగుతుందన్నారు. పాఠశాలలో నూతనంగా ఎర్పించిన టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్ ట్యాంకును తాగునీటి కుళాయిలను కలెక్టర్ పరిశీలించారు. సైన్స్ ల్యాబ్‌ను కలెక్టర్ ప్రారంభించారు. రూ 50 లక్షల తో క్లాస్ రూమ్స్ రెన్నోవేషన్ స్పోర్ట్స్ ఐటమ్స్, సైన్స్ మెటీరియల్స్, మౌలిక సదుపాయాల ను కెరియర్ వారియర్ సభ్యులు చేపట్టినట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలు సంస్థ యజమాన్యం సిబ్బంది చేపట్టడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, కెరియర్ టెక్నాలజీ సంస్థ నిర్మాణ అధినేత నందా లక్కిరాజు, నిర్మాణ్ ఆర్గనైజేషన్ ప్రతినిధి అనురాధ, పాఠశాలఉపాధ్యాయులు,విద్యార్థినీవిద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**- కంది మండలం చేర్యాల లో ఇందిరమ్మ ఇండ్లకు పురోగతిని పరిశీలించిన కలెక్టర్**

**- మోడల్ ఇందిరమ్మ ఇల్లు పరిశీలించిన కలెక్టర్**

**సంగారెడ్డి ,మార్చ్ 12, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. బుధవారం కంది మండలం చేర్యాలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిశీలించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగంగా సాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. కంది మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా చేర్యాల గ్రామాన్ని ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కావడంతో జిల్లా స్థాయి అధికారుల నిఘా ఉంచి పనులు వేగవంతంగా జరిగేలా చూస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో 65 ఇళ్ళు మంజూరు చేయగా 12 ఇళ్ళు బెస్మిట్స్ స్థాయిలో ఉన్నట్లు ప్రస్తుతం మూడు ఇండ్లు నిర్మాణ స్థాయిలో ఉన్నట్లు అధికారుల బృందం వీటిని పరిశీలించింది. ఈ సందర్భంగా కలెక్టర్ తనిఖీ చేసి పనుల నాణ్యత, నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. ఇల్లు పూర్తిగా లేని అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు ప్రభుత్వం ఇండ్లు నిర్మించి అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి ఇండ్లను 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. మోడల్ హౌస్ ను పరిశీలించిన కలెక్టర్ క్రాంతి వల్లూరు. కంది మండలం కేంద్రం లో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన మోడల్ హౌజ్ను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి బుధవారం పరిశీలించారు. మోడల్ హౌస్ నిర్మాణం పనులు వేగంగా పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. మిగతా ఇండ్ల నిర్మాణం పనులు కూడా వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం పూర్తిగా ఇండ్లు నిర్మించి ఇస్తుండడంతో పతకం అమలు మరింత వేగంతో అవుతుందన్నారు. ప్రభుత్వ విధానాలు ఇది నిదర్శనం అన్నారు. లబ్ధిదారులు వీటి ప్రయోజనాలను సమర్ధవంతంగా వినియోగించు కోవాలన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన పైలెట్ ప్రాజెక్టులో నీటిపారుదల వసతి మౌలిక వసతులు కల్పనతో పాటు ఇంటి పరిసరాలు మంచినీటి సరఫరా మురుగునీటి పాడుదల వ్యవస్థ విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులకు ఇండ్ల పథకంపై అవగాహన కల్పించి వారి ఇండ్ల నిర్మాణం మెరుగుపరిచేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అధికారులు ఇండ్ల నిర్మాణం నాణ్యత పై మరింత దృష్టి సారించాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేయడం లక్ష్యంగా అధికారులు పనిచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్ చలపతిరావు, ఏఈ మాధవరెడ్డి, తాసిల్దార్ విజయ లక్ష్మి, రెవెన్యూ సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గౌండ్ల కృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలు





**చేవెళ్ల మార్చి 12(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల బిజెపి సీనియర్ నాయకుడు మండల ఉపాధ్యక్షుడు గౌండ్ల కృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలను బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మండల అధ్యక్షుడు అనంత్ రెడ్డి, రాష్ట్ర ఎండోమెంటల్ సభ్యుడు కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, పాండు రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, కృష్ణ గౌడ్‌ను శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బిజెపి పార్టీలో చురుకైన నాయకుడు కృష్ణ గౌడ్ అని చేవెళ్లలో బీజేపీ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భవిష్యత్తులో పార్టీలో ఉన్నత పదవులు పొందాలని మనస్ఫూర్తిగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు గౌడ్, శర్వలింగం, శ్రీనివాస్, కుంచం శ్రీనివాస్, బర్ల కృష్ణ, ఉమా శంకర్ రెడ్డి, పెద్దోళ్ల కృష్ణ, శ్రీశైలం కందవాడ శ్రీను, ధనుష్ రెడ్డి, సందీప్ గౌడ్, జై సింహారెడ్డి, హనుమంత్, అశోక్, అభిషేక్ రెడ్డి, మధుకర్ రెడ్డి, అభిలాష్ రెడ్డి, దయాకర్, చేగురి ప్రవీణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పెద్దమ్మ తల్లి జాతర



**శామీర్ పేట్, మార్చి 12,(ప్రజాజ్యోతి)**

శామీర్ పేట్ మండలంలోని శ్రీ పెద్దమ్మ తల్లి జాతర బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది.భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ జడ్పీటీసీ అనిత లాలయ్య,వంగ వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు .అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు ఎమ్మెల్యే మల్లారెడ్డి ని సన్మానించారు.

# విద్యకు 15 శాతం బడ్జెట్ కేటాయించాలి డిబిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్ల శంకర్.

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు15 శాతం నిధులు కేటాయించాల ని డిమాండ్ చేస్తూ దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో బుధవారం పట్టణంలో ని పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుండి జిల్లా కలెక్టరేట్ వరకు పాద యాత్ర నిర్వహించారు.అనంతరం కలెక్టరెట్ ఎఒ అబ్దుల్ రెహమాన్ కు వినతిపత్రం సమర్పించారు.పాదయాత్రను డిబిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్ల శంకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు 24- 25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో కేవలం 6.3 శాతం నిధులు కేటాయించి హామీని తుంగలో తొక్కిందన్నారు ప్రారంభ మైన రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల బడ్జెట్ లోనైనా ఎన్నికల హామీ ప్రకారం 15 శాతం నిధులు కేటాయించి మాట నిలబెట్టుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కరువై విద్యార్థులు సమస్యల మధ్య చదువులు సాగిస్తున్నారని చెప్పారు .అసర్ నివేదిక ప్రకారం 5.4 శాతం పాఠశాలలో టాయిలెట్స్ లేవని 19 శాతం బడులు పాడుబడ్డాయన్నారు. పాఠశాల లో 27శాతం బాలికలకు మూత్రశాలల సౌకర్యం లేవని అసర్ నివేదిక స్పష్టంగా పేర్కొందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన అబ్ స్ట్రాక్ నివేదిక ప్రకారం 11.95 శాతం పిల్లలు డ్రాప్ అవుట్ గా మారి బడి బయట ఉన్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన అంతర్జాతీయ




మోడల్ స్కూల్ లను ప్రతి మండల కేంద్రంలో ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గురుకులాలకు, సంక్షేమ వసతి గృహాలకు పక్కా భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, గురుకులాలలో ,సంక్షేమ వసతి గృహాలలో పౌష్టికాహారం అందించాలని కోరారు.ప్రభుత్వ విద్యాలయంలో నాణ్యమైన, సమాన విద్యను అందించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను పరిరక్షించాలని కోరారు. బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని తెలిపారు. పొన్నాల చౌరస్తకు చేరుకున్న పాదయాత్రకు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎగొండ, జిల్లా ఉపాధ్యాక్షులు భీమ్ శేఖర్, పోతరాజు శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, బెజ్జెంకి తిరుపతి, దశరథం, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్ అమలు చేయాలి

**– ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కె.మల్లికార్జున్ మాదిగ**

**తాండూర్ మార్చి 12ప్రజా జ్యోతి :-**

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించి పూర్తిస్థాయిలో అమలు జరిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున మాదిగ, ఎం ఎస్ పి జిల్లా ఉప అధ్యక్షుడు పి.నర్సింలు మాదిగ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజు తాండూర్ పట్టణంలోని బస్ స్టేషన్ వద్ద గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ముందు ఎమ్మార్పీఎస్ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తీర్పుకు అనుకూలంగా ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధతకల్పించి గ్రూప్ 1,2,3, ఇతర ఉద్యోగ పరీక్ష ఫలితాలను విడుదల చేయాలని కోరారు. ప్రస్తుత అసెంబ్లీసమావేశాల్లోనే వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలన్నారు. గత 30 ఏళ్ల పాటు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చేసిన పోరాట




ఫలితాన్ని అమలు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ శివాజీ మాదిగ, జిల్లా కార్యదర్శి డప్పు మహేందర్ మాదిగ, యాలాల్ మండల అధ్యక్షుడు సూర్య ప్రకాష్ మాదిగ, పెద్దేముల్ మండల అధ్యక్షుడు ఉమ శంకర్ మాదిగ, తాండూర్ మండల ఉపాధ్యక్షుడు పరుశురాం మాదిగ, ఎం ఎస్ ఎఫ్ నాయకులు నవీన్ మాదిగ, శివ కుమార్ మాదిగ, బస్వరాజు మాదిగ, సిద్దు మాదిగ, రాము మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవి పాఠశాలను తనిఖీ చేసిన మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి





**– మెను ప్రకారమే భోజనం అందించాలి**

**తాండూర్ మార్చి12 ప్రజా జ్యోతి:-**

తాండూర్ మండలం జిన్గూర్తి గేట్ సమీపంలో కొనసాగుతున్న కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలను తాండూరు మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులతో పాటు మెను ప్రకారం రోజు అందించే భోజనంపై ఆరాతీశారు. తరగతి గదులు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేకంగా పరిశీలించారు. అనంతరం అయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కేజీబీవీ పాఠశాలను పరిశీలించి మధ్యాహ్నం భోజనం సమయంలో విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రణాళిక ప్రకారం విద్యార్థులకు సూచనలు చేస్తూ వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని పాఠశాల ప్రత్యేక అధికారి ఆశలత కు సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు సమకూర్చవలసిన అంశాలతో పాటు వచ్చే పదవ తరగతి పరీక్షల నిర్వహణపై పలు సూచనలు చేశారు. పాఠశాల తనిఖీ అంశంపై నివేదికను జిల్లా కలెక్టర్కు పంపిస్తానని చెప్పారు.

## అనారోగ్యంతో డిసిసిబి చైర్మన్ తండ్రి మృతి



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :**

ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి తండ్రి చిట్టి రాం రెడ్డి అనారోగ్యంతో బుధవారం కన్నుమూశారు. హైదరాబాద్ లోని ప్రైవేట్ హాస్పిటల్‌లో వారం రోజుల నుండి వైద్యం అందించినా ఆరోగ్యం సహకరించకపోవడంతో నేడు తుది శ్వాస విడిచారని బంధువులు తెలిపారు. సిద్దిపేట జిల్లా కొండపాక గ్రామంలోని ఆయన స్వగృహంలో చిట్టి రాం రెడ్డి పార్థివ దేహానికి గజ్వెల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, పలు జిల్లాల డిసిసిబి చైర్మన్ లు పలువురు రాజకీయ నాయకులు నివాళులర్పించి వారి కుటుంబానికీ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాయపోల్ మండల నాయకులు.




**రాయపోల్ మార్చి 12 ప్రజా జ్యోతి:**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించేంతవరకు గ్రూపు 1,గ్రూపు 2, గ్రూపు 3 హాస్టల్ వెల్ఫేర్ అన్ని రకాల పోటీ పరీక్షల ఫలితాలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పేర్క పరశు రాములు ఆధ్వర్యంలో సిద్దిపేటలోని దుద్దెడ కలెక్టర్ కార్యాల యం ముందు ఏర్పాటు చేసిన నిరవధిక సమ్మెలో రాయపోలు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర్ర నర్సింలు, తాజా మాజీ సర్పంచ్ రమొల్ల స్వామి, జర్నలిస్ట్ శ్రీనివాస్ లు బుధవారం నిరవధిక దీక్షలో పాల్గొన్నారు.

## కోటి తలంబ్రాల దీక్షలో ఎంఈఓ యెలగందుల కృష్ణ దంపతులు

**– కల్యాణ రామునిగోటి తలంబ్రాలు మహాభాగ్యం**

**రాయపోల్ మార్చి 12 ప్రజా జ్యోతి**



భద్రాచల సీతారాముల కళ్యానానికి అందించే కోటి తలంబ్రాల దీక్షలో బుధవారం గజ్వేల్ ఎంఈఓ యెలగందుల కృష్ణ దంపతులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను వలిచారు. అనంతరం శ్రీరామ కోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు గారికి అందజేసి రామభక్తిని చాటుకున్నారు. అనంతరం ఎంఈఓ యెలగందుల కృష్ణ మాట్లాడుతూ మా చేతులతో ఓలిచిన ఈ గోటి తలంబ్రాలు భద్రాచల కల్యానానికి వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి పుణ్య కార్యక్రమంలో మమ్మల్ని కూడా బాగా స్వాములను చేసిన రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోగం అన్నారు. ఈ సందర్భంగా కృష్ణ దంపతులను సన్మానించిన సీతారాముల జ్ఞాపికను అందజేశారు రామకోటి రామరాజు

# ప్రజా జ్యోతి విలేఖరి పై బెదిరింపులు...

- కొండాపూర్ టి జి ఐ ఐ సి పారిశ్రామిక వాడలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న నూతన సబ్ స్టేషన్..
- కాంట్రాక్టర్ రాజు పై చర్యలు తీసుకోవాలి
- బుధవారం ప్రజా జ్యోతి పత్రికలో ప్రచురితమైన నత్తనడకన నూతన సబ్ స్టేషన్ పనులను కథనం
- కొండాపూర్ పారిశ్రామికవాడలో నువ్వు ఎలా వార్తలు రాస్తావు రాయ్ అంటూ ప్రజా జ్యోతి విలేఖరి పై బెదిరింపులకు దిగిన టి జి ఐ సి కాంట్రాక్టర్ రాజు
- టెండర్లు పలికిన టి జి ఐ సి వారికి సంబంధం లేదంటున్న కమిషనర్
- కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోకపోతే ఉద్యమం తప్పదు అంటున్న జర్నలిస్టు సంఘాలు

మనోహరాబాద్, మార్చ్ 12 ( ప్రజా జ్యోతి )

మెదక్ జిల్లా మనోహర మండల్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు ప్రజా జ్యోతి విలేకరైన రమేష్ ను కొండాపూర్ పారిశ్రామిక వాడలో నూతన సబ్ స్టేషన్ పనులు నిర్మాణం చేస్తున్న రాజు అనే కాంట్రాక్టర్ మనోహరాబాద్ ప్రజా జ్యోతి విలేఖరి పై ఫోన్లో బెదిరింపులకు దిగాడు. బుధవారం, పారిశ్రామిక వాడలో నత్త నడకన నూతన సబ్ స్టేషన్ పనులనే ప్రచురితం కావడంతో జీర్ణించుకోలేని కాంట్రాక్టర్ కమిషన్లు ఎక్కడ మిగలవు అనే విధంగా విలేఖరి పై బెదిరింపులకు దిగాడు. ఇదిలా ఉండగా కొండాపూర్ టి జి ఐ ఐ సి పారిశ్రామిక వాడలో మరొక్క బ్రోకర్ తో పనులు చేయించుకుంటున్న టి జి ఐ ఐ సి ప్రభుత్వం వారు.




ఇక్కడ తొంగి చూడకపోవడం మరొక విశేషం. సదర్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోకపోతే జర్నలిస్టు సంఘాలు నిరసనలకు దిగాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. రాజ్యాంగం ఆర్టికల్ 19 ప్రకారం డెమోక్రసీ ఫోర్త్ పిల్లర్ అయిన జర్నలిస్టులపై బెదిరింపులో జరగడమైందని పలు పార్టీ లు ప్రశ్నిస్తున్నాయి. టి జి ఐ ఐ సి వివరణ : కొండాపూర్ టి జి ఐ ఐ సి కమిషనర్ వీరస్వామిని వివరణ తెలుపమని అడగగా ఒక ప్రధానమైన ఉన్నత హోదాలో ఉండి నేనేం చేయాలి చెప్పు అంటూ ఆ కాంట్రాక్టర్ టెండర్ ద్వారా పై హెడ్ ఆఫీస్ కి సంబంధం మాకు ఎలాంటి సంబంధం లేదంటూ వివరణ ఇచ్చారు. ఒక కాంట్రాక్టర్కు టి జి ఐ ఐ సి కమిషనర్ గా ఉండి వీరస్వామి అనే వ్యక్తి పై అధికారైన ఎండికి ఫిర్యాదు చేయమని సదరు కాంట్రాక్టర్కు వత్తాసు పలుకుతున్నాడు. కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోకపోతే జర్నలిస్టు సంఘాలు మాత్రం నిరసనలు వెలువెత్తుతాయని చెప్పినప్పటికీ నాకేం తెలియదు అంటూ ప్రజాజ్యోతితో తప్పించుకునే ప్రయత్నం చేశాడు.

# సాగునీటి లభ్యతను చూసి పంటలు వేయాలి

- వరి పంటకు సాగునీటి విషయమై రైతుల్లో అవగాహన పెంపొందించాలని
- కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు

కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి12

కౌడిపల్లి మండలం మమ్మద్ నగర్ గ్రామ పరిసరాలు వ్యవసాయ నీటి వనరులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ బుధవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కౌడిపల్లి మండలంలో పర్యటించి మమ్మద్ నగర్ గ్రామ పరిసర ప్రాంతాల్లో ఇరిగేషన్ ఆయకట్టు ద్వారా యాసంగి వరి పంటల పండిస్తున్న వ్యవసాయ క్షేత్రాలను కలెక్టర్ పరిశీలించి బోరుబావుల కింద సాగవుతున్న వరి పైరు ఏ స్థితిలో ఉంది, సాగునీటి లభ్యత ఏ మేరకు అందుబాటులో ఉంది.వరి పంట దిగుబడులు చేతికి వచ్చేందుకు ఇంకా ఎంత సమయం పడుతుంది, ఎన్ని తడులు నీరు అవసరం అవుతుంది, గతేడాది యాసంగిలో పంటల పరిస్థితి ఎలా ఉండింది, ఏ రకం ధాన్యం సాగు చేస్తున్నారు తదితర అన్న అంశాలను క్షేత్రస్థాయిలో. ప్రస్తుత వరి పంట సాగునీరు అందే పరిస్థితి వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు పై మండలాలలో ఎన్ని ఎకరాల వరి పంట సాగు చేశారు, విస్తీర్ణం వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. కాగా, కనీసం వచ్చే యాసంగి సీజన్లో నైనా సాగునీరు



వనరుల లభ్యతను బట్టి తగిన పంటలు వేసుకునేలా చైతన్యపరచాలని సూచించారు. ముఖ్యంగా బోరుబావుల పైనే ఆధారపడి పంటలు పండిస్తున్న రైతులకు భూగర్భ జలాల పరిస్థితి గురించి వివరిస్తూ, రబీలో పూర్తి విస్తీర్ణంలో వరి పంట వేయకుండా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకునేలా చూడాలని, క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట తాసిల్దార్ ఆంజనేయులు,ఆర్ఐస్ శ్రీహరి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# “షీ టీమ్” పై విద్యార్థులకు అవగాహన..షీ టీమ్స్ని ఎలా సంప్రదించాలి.

-సైబర్ నేరాలు పట్ల జాగ్రత్త వహించాలి.

వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మార్చ్ 12



షీ టీం పై బుధవారం వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు సాంబయ్య పర్యవేక్షణలో షీ టీంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, డయల్ 100, బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ, మద్యపాన నిషేధం తదితర వాటిపై అవగాహన కల్పించారు. బయట ఎక్కడైన ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసినా, వేధించినా, ఇబ్బందికరంగా మాట్లాడిన వెంటనే టోల్ఫ్రీ నంబర్ 100, సైబర్ క్రైమ్ 1930కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. బాలికలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల ప్రవర్తనపై కూడా దృష్టి సాధించాలన్నారు, క్రమశిక్షణతో ఉండేలా శ్రద్ధ తీసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమం నందు, ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, షీ టీం హెడ్ కానిస్టేబుల్ దేవదాస్, కానిస్టేబుల్ స్వరూప, గంగామణి, రవి, ఉపాధ్యాయులు ధనరాజ్, వెంకటస్వామి, నర్సింహారెడ్డి, అమూల్య, నవనీత, సునీత తదితరులు పాల్గొన్నారు

## రేణుక చార్యుల వారికి రుద్రాభిషేకము



జహీరాబాద్, మార్చ్ 12( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరాసంగం మండల ఈదుల పల్లి గ్రామంలో ఆది జగద్గురు రేణుక చార్యుల జయంతి సందర్భంగా శ్రీ రేవణ సిద్దేశ్వర దేవాలయంలో ఉదయం ధ్వజారోహణం గణపతి పూజ స్వస్తి పుణ్యా వచనము శ్రీ రేణుక చార్యుల వారికి రుద్రాభిషేకము బిల్వార్చన పూజ మహా మంగళహారతి నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాతృశ్రీ మఠం శివలీలమ్మ రాచయ్య స్వామి మరియు తాజా మాజీ సర్పంచ్ బసవరాజ్ పటేల్ నాగేష్ పాటిల్ నాగరాజ్ పటేల్ లింగం గౌడ్ పండరినాథ్ రాజేశ్వర్ నవీన్ కుమార్ వెంకట సాయి సమస్త భక్తులు పాల్గొన్నారు. మరియు వచ్చిన భక్తులకు ఏ ఇబ్బంది పడకుండా అన్నదాన నీటి సౌకర్యం కల్పించడంతో పాటు అన్ని కార్యక్రమలు నిర్వహించడం జరిగింది.

## టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ను కలిసిన యువ నేత షేక్ ఆఫీజ్



జహీరాబాద్, మార్చ్ 12( ప్రజా జ్యోతి న్యూస్ )

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం చిల్లపల్లి మాజీ ఎంపీటీసీ షేక్ ఆఫీజ్ టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను మినిష్టర్ క్వార్టర్స్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశం హాజరైన సందర్భంగా జహీరాబాద్ పార్లమెంట్ నాయకులు ఉజ్వల్ రెడ్డి తోపాటు వెళ్లి షేక్ ఆఫిజ్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిశారు. ఈ కార్యక్రమంలో మండల యువ నాయకులు అశ్విని పాటిల్ ఉన్నారు.

## వాసర్ పాఠశాలను సందర్శించిన ఎంఈవో నాగారం శ్రీనివాస్

సిర్గాపూర్ మార్చి 12(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి సిర్గాపూర్ మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ బుధవారం వాసర్ కాంప్లెక్స్ పరిధిలోని ఎంపీపీఎస్ తుకారాం తాండా, సర్దు తాండా, బిబ్యా తాండా, మూన తాండా పాఠశాలలను సందర్శించారు. ఎంఈవో మాట్లాడుతూ ప్రతి పాఠశాల లోన్రోల్ మెంట్ ఆశించిన మేరకు లేకున్న హాజరు ఉపస్థితి మాత్రం నూటికి నూరు శాతం ఉంద న్నారు. అందుకు అందరూ ఉపాధ్యాయులను అభినందనలు తెలిపారు. విద్యాప్రగతి కూడా చాలచక్కగా సాగుతుందని, వర్క్బుక్స్ అభ్యాసం చక్కగా జరుగుతుందని, ర్యాండంగా పిల్లలను చెక్ చేసి చూడగా రెస్పాన్స్ బాగుందని, అందరి స్పందన బాగుందన్నారు. ఇందులో ఎండిఎం, పీటీఎం, ఎఫ్ఎల్ఎన్, బోధన, పీరియడ్ ప్లాన్ల నిర్వహణ చక్కగా జరుగు తుందన్నారు.

## ఉపాధి పనులు పరిశీలన అడిషనల్ డిఆర్డిఓ బాలరాజు



కంగ్టి, మార్చి12(ప్రజాజ్యోతి)

కంగ్టి మండలంలోని చాప్టాకే, కంగ్టి,తడ్కల్ గ్రామాలలో అడిషనల్ డిఆర్డిఓ బాలరాజు బుధవారం ఉపాధి హామీ పనులను పరిశీలించారు. రాళ్లు ఏరుతున్న కూలీలతో మాట్లాడారు. వారికి అందుతున్న వేతన వివరాలు అడిగి తెలుసుకున్నారు. పని చేస్తున్న ప్రదేశాల్లో నీడ ,మంచినీటి వసతి తప్పనిసరిగా ఉండాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తడ్కల్ గ్రామంలోని రెడ్డి సాయిలు నిర్మించిన పశువుల పాకను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్తయ్య, డిఎల్పిఓ సంజీవరావు, ఏపీవో నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ముద్దాయి పేట ఏకల అభియాన్ పాఠశాలను సందర్శించిన అందోల్ అందోల్ సంచ్



సంగారెడ్డి జిల్లా ప్రజా జ్యోతి మార్చ్ 12

సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల్ లో నిర్వహిస్తున్న ఏకల అభియాన్ పాఠశాలను సందర్శించి పిల్లలకు తల్లిదండ్రుల పట్ల హిందూ సంస్కృతి గురించి అవగాహన కల్పించడం జరిగింది ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను పెద్దలను గౌరవించాలని తెలియజేయడం జరిగింది మరియు సంస్కృత గీతాలు ఆటలు పాటలు పాడించడం జరిగింది . ఇకనుంచి అందరూ కూడా అందరు మీరు వెళ్లే పాఠశాల కాకుండా రాత్రి పూట మన సంస్కృతి గురించి ఏకల అభియాన్ పాఠశాలకు రావాలని చెప్పడం తెలియజేయడం జరిగింది ఆటలు ఆడించడం జరిగింది .పాటలు పాడించడం ఈ కార్యక్రమంలో సంగారెడ్డి అంచల్ శిక్షణ ప్రాథమిక ప్రముఖు శ్రీ చెన్నయ్య కేల్కుద్ కేల్కుద్ ప్రముఖు శ్రీ హనుమంతు అందోల్ సంచ్ సారా రాజశేఖర్ అందోల్ సంచు సాదక్ శ్రీ నరేందర్ ముద్దాయి పేట పాఠశాల రమాదేవి పాల్గొనడం జరిగింది .

## గురుప్రీత్ సింగ్ కుటుంబానికి 25 లక్షల ఆర్థిక సాయం

**-జిల్లా కలెక్టర్ బిదావత్ సంతోష్**

నాగర్ కర్నూల్, మార్చ్ 12 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద జరిగిన ఎస్ఎల్బీసీ టర్నల్ ప్రమాదంలో మృతి చెందినరాబిన్స్ ఇండియా కంపెనీ లో ఏరెక్టర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న పంజాబ్ కు చెందిన గురుప్రీత్ సింగ్ మృత దేహాన్ని బుధవారం అతని స్వగ్రామానికి తరలించి అతని భార్య రజ్వేందర్ కౌర్ కు అప్పగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్ తెలిపారు.గురు ప్రీత్ సింగ్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను అందించినట్లు కలెక్టర్ తెలిపారు.

# అంతర్గాంలో శ్రీ అఖండ హరినామా సప్త ముగింపు

సిర్గాపూర్ మార్చి 12(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని అంతర్గాంలోని గజేంద్ర మోక్ష ఆశ్రమంలోని శ్రీ అఖండ హరినామా సప్త ముగింపు కాల కీర్తన కార్యక్రమంలో శ్రీ గురువర్యులు హరి భక్త పారాయణ్ శ్రీ కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ కీర్తన సేవా చేయటం జరిగింది. కీర్తనలో భాగంగా భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ...మానవుడు ధర్మంగా ఉంటే ఆ ధర్మమే మానవునికి రక్షిస్తుంది ప్రతి మానవుడు తన ధర్మం తాను నిర్వహించుకోవాలని దృఢ సంకల్పంతో ఉండాలని అలా ఉండడం వల్ల మనిషి యొక్క మనోధైర్యం పెరిగి ఆరోగ్యంగా ఉంటాడని ఆధ్యాత్మిక చింతన వలన ఎన్నో లాభాలు ఉన్నాయని భక్తితో ప్రేమను రాగాలు పెంపొందుతాయని శ్రీ కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ భక్తులు తెలపడం జరిగింది. అదేవిధంగా శ్రీకృష్ణ యొక్క లీల అమృతం గురించి కూడా భక్తులకు తెలపడం జరిగింది. అదేవిధంగా సిర్గాపూర్ ఎస్సై వెంకట్ రెడ్డి రుక్మిణి పాండురంగ దర్శనం చేసుకుని గురువర్యులు శ్రీ కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. మహారాజ్ ఎస్సై వెంకట్ రెడ్డిని సన్మానించారు. అదేవిధంగా ఈ



కార్యక్రమంలో కాలా ప్రసాదం అన్నదాన వితరణ కార్యక్రమం కూడా నిర్వహించారు. కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ జిల్లాల నుండి భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో అవధూత మహారాజ్, ఆనంద్ మహారాజ్, జ్ఞానేశ్వర్ మహారాజ్, ఎస్సై వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ రవి పాటిల్, అవుటి సంజీవులు, వెంకట్ రెడ్డి, గ్రామ ప్రజలు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రేణుకాచార్య జయంతి వేడుకలు నిర్వహించిన జంగమ సమజం నాయకులు

జహీరాబాద్, మార్చ్ 12( ప్రజా జ్యోతి న్యూస్ )

పట్టణ పరిధిలోని శ్రీ సిద్దేశ్వర స్వామి దేవస్థానం అల్గోల్ రోడ్ యందు బుధవారం ఘనంగా నిర్వహించిన జంగమ సమాజం జహీరాబాద్ ఆధ్వర్యంలో శ్రీ జగద్గురు రేణుకచార్య జయంతి ఉత్సవాల సందర్బంగా ఉదయం స్వామి వారికి మహా రుద్రాభి షేకం, అనంతరం శ్రీ జగద్గురు రేణుక చార్య చిత్ర పటానికి పూజ నిర్వహించిన అర్చకులు, జంగమ సమాజం బంధవులు అనంతరం పల్లకి సేవా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జంగం చంద్రయ్య స్వామి, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి నాగయ్య స్వామి, తాలూకా అధ్యక్షులు శ్రీనివాస్ స్వామి, పట్టణ అధ్యక్షులు శివకుమార్ స్వామి, జంగమ సమాజం సభ్యులు మల్లయ్య స్వామి, ఉడుంనెల్లి వీరయ్య స్వామి, శ్రీశైలం స్వామి, రాజు స్వామి, చంద్ర శేఖర్ స్వామి, అర్చకులు సంగమేష్ స్వామి, నరేష్ స్వామి మహంతయ్య స్వామి వీరేష్ స్వామి, గణేష్ స్వామి, రేవణ్



స్వామి, మహేష్ స్వామి, విశ్వనాథ్ స్వామి, సభ్యులు మహారుదయ్య స్వామి, మల్లయ్య స్వామి, సంగయ్య స్వామి, సిద్దు స్వామి, బస్వరాజ్ స్వామి, నాగయ్య స్వామి, మల్లయ్య స్వామి, మహిళలు శ్రీదేవి, అనిత, మీనాక్షి, చిన్నారులు శరణ్య, అనన్య, వేదాన్ష్ స్వామి, హరివాన్ష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాప్ లో నయా దందా..! రేషన్ బియ్యం తో పాటు కిరాణం సరుకులు తీసుకోవాల్సిందే

**-లేదంటే రేషన్ బియ్యం రావు**

**-అక్రమంగా నిల్వ ఉంచిన కిరణం సరుకులు 24 క్వింటల్ ల బియ్యం పట్టివేత**

**-నసురుల్లాబాద్ షాప్ నెంబర్ 37 లో ఘటన**

జడ్చర్ల : మార్చి 12 (ప్రజాజ్యోతి)

ప్రభుత్వ ప్రజా పంపిణీ చౌక ధర దుకాణంలో రేషన్ బియ్యం తో పాటు అక్రమంగా కిరాణం సరుకులు రేషన్ లబ్ధిదారులకు బలవంతంగా అమ్ముతూ నయా దందాకు తెరలేపాడు జడ్చర్ల మండలం లోని నసురుల్లాబాద్ గ్రామంలో 37 వ షాప్ రేషన్ డీలర్ దీంతోపాటు స్టాక్ బుక్ లో నమోదు చేసిన రికార్డు ప్రకారం రేషన్ షాప్ లో ఆరు క్వింటాళ్ల బియ్యం ఉండాల్సింది ఉండగా దానికి అదనంగా 50 సంచుల్లో 24 క్వింటాళ్ల రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉండడాన్ని గమనించిన గ్రామస్తులు పట్టుకున్నారు దివ్య సదరులేషన్ డీలర్ బ్లాక్ మార్కెట్లోకి అమ్ముకొని సొమ్ము చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. గ్రామస్తుల ఫిర్యాదుతో ఘటన స్థలానికి చేరుకున్న ఎన్ఫోర్స్మెంట్ డిటి ఆదిత్య గౌడ్ గ్రామంలోని 37 వ నెంబర్ షాప్ లో ఆన్లైన్ క్లోజింగ్ స్టాక్ ప్రకారం 12 సంచుల్లో ఆరు క్వింటాళ్ల రేషన్ బియ్యం మాత్రమే షాపులో నిల్వ ఉండాలని కానీ షాప్ లో మాత్రం నిబంధనలకు అదనంగా 50 సంచల్లో 24 క్వింటాళ్ల బియ్యం అదనంగా ఉన్నట్లు గుర్తించామని వీటితోపాటు షాప్ లో నిబంధనలకు విరుద్ధంగా కిరాణం సరుకులు అయిన గోధుమపిండి సబ్బులు పప్పులు నూనె ప్యాకెట్లు సర్ఫ్ ప్యాకెట్లు ఇతర కిరాణం సామాన్లు ఉన్నట్లు గుర్తించినట్లు డిటి తెలిపారు ఈ ఘటనపై అక్రమంగా 24 గంటల బియ్యం ఉండడం పై కేసు నమోదు చేస్తామని అదేవిధంగా నిబంధనలకు విరుద్ధంగా బయటి కిరాణా వస్తువులు షాపులో లబ్ధిదారులకు బలవంతంగా అంటగట్టడంపై కూడా కేసు నమోదు చేస్తామని తెలిపారు ఘటనపై గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామస్తులు వద్ద



వేలిముద్రలు వేపించుకొని బియ్యం తక్కువగా ఇచ్చి కొందరు అమాయకులకు మీకు బియ్యం రాలేదని చెప్పి బ్లాక్ మార్కెట్లో బియ్యం అమ్ముకుంటున్నారని ఆరోపించారు వీటితోపాటు కిరాణం సరుకులను రేషన్ బియ్యం తీసుకుపోయి లబ్ధిదారులకు కిరాణం సార్కులు తీసుకుంటేనే రేషన్ బియ్యం వస్తాయని లేదంటే రేషన్ బియ్యం బంద్ అవుతాయని భయపెడుతూ బలవంతంగా అంటగడుతున్నాడని ఆరోపించారు. దీంతోపాటు భూమిలేని మగదిక్కు లేని ఆడవారికి అండగా ఉండాలని ప్రభుత్వం అంతోదయ కార్డు జారీ చేసి ఆసరాగా ఉండాలని ప్రభుత్వం చూస్తోంది కానీ నసూర్లబాద్ గ్రామంలోని 37వ షాపు రేషన్ డీలర్ పట్టా పొలాలు ఉన్న పక్కా ఇల్లు ఉన్న రెండు వాహనాలు ఉన్న వారికి అంతోదయ కార్డు కింద 35 కిలోల బియ్యం ఇస్తున్నాడని వీరితోపాటు రేషన్ డీలర్ ఇంట్లో తన అమ్మకు తన తమ్ముడికి ఒకే ఇంటి నెంబర్ పై అంతోదయ మంజూరు చేశారని దీంతో గ్రామంలోని నిరుపేదలకు రావాల్సిన బియ్యాన్ని డీలర్ కుటుంబ సభ్యులకు అక్రమంగా మంజూరు చేసిన అధికారులను కూడా గుర్తించి వారిపై చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇలా షాప్ లో అక్రమ రేషన్ బియ్యం నిల్వ ఉంచడంతోపాటు కిరాణం సరుకులను అమ్ముతున్న రేషన్ డీలర్ పై చర్యలు చేపట్టి గ్రామంలో లబ్ధిదారులకు అన్యాయం జరగకుండా రేషన్ సరుకులను సప్లై చేయాలని కోరారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**గద్వాల మార్చి 12 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళలు అన్ని రంగాలలో రాణించే విధంగా సమాజంలో ప్రతి ఒక్కరు మహిళ సాధికారతకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి,జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, జిల్లాలో 30 నుండి 40 మంది మహిళా అధికారులు వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు.ఇందులో జిల్లా అధికారులుగా, ఎంపీడీవోలు, తహసిల్దార్లుగా విధులను నిర్వహిస్తు న్నారని, రాజకీయంగా కూడా మహిళలు రాణించేందుకు రిజర్వేషన్లు కల్పించా ల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసి లుగా రిజర్వేషన్లు ఉన్నప్పటికీ ఎంపీ, ఎమ్మెల్యే కోటాలలో కూడా మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆకాంక్షించారు. మహిళలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించి, మహిళా అభివృద్ధికి తోడ్పడాలన్నారు.మహిళలు అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం ఉచిత సేవలు, విద్య,ఉపాధి అవకాశాలు అందిస్తుందని తెలిపారు. మహిళల సాధికారత కోసం 33 శాతం విద్యా అవకాశాలు, 33 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించి ప్రోత్సహించబడుతోందన్నారు. అందరూ దీనిని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని సూచించారు.జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా అరికట్టడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు.జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన కొరకు అవగాహన కల్పించి, బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలని సూచించారు. మహిళలకు తగిన విద్య, ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం అందించడంతో పాటు,వారి ప్రత్యేక ప్రతిభను గుర్తించి సమాన అవకాశాలు కల్పించాలన్నారు.మహిళలు అన్ని రంగాల్లో సమాన హక్కులు పొందుతూ,తమ ప్రతిభను చాటుకొని అత్యున్నత స్థాయికి ఎదగాలని,ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా మహిళలకు జిల్లా కలెక్టర్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలియ జేశారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్



రెడ్డి మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని,ఆ దిశగా మహిళలకు వారి అభిరుచి మేరకు సంక్షేమ పథకాలను రూపొందించి అందించడం జరుగుతుందని అన్నారు. మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళలు అన్ని రంగాలలో రాణించే విధంగా సమాజంలో ప్రతి ఒక్కరు మహిళా సాధికారతకు తోడ్పడాలని కోరారు.జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ, మహిళల పాత్ర సమాజంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిందని, పురాణాలలో కూడా మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఉందని అన్నారు. మహిళలు, గర్భిణి స్త్రీలు ఆరోగ్యవంతంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మంచి పౌష్టిక ఆహారాన్ని అందజేయడం జరుగుత ుందని అన్నాను. మహిళలు ఆరోగ్యంగా ఉంటే దేశం అభివృద్ధి చెందు తుందని,సతి సహగమనం నుండి వీర నారులుగా మహిళలు అభివృద్ధి చెందారని అన్నారు. మహిళల పట్ల చులకన భావం ఉండకూడదని, ఇందిరాగాంధీ లాంటివారు దేశాన్ని పాలించడం జరిగిందని గుర్తు చేశారు. మహిళలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కలిగిస్తే ప్రపంచంలో భారతదేశం అభివృద్ధి చెందే విధంగా మహిళలు ముందు కు సాగుతారని అన్నారు. కుటుంబంలో కొడుకుతో సమానంగా కూతురును చూసుకోవాలని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ ం సందర్భంగా, నిర్వహించిన వివిధ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విజేతలకు,మహిళ ఉద్యోగినులకు,సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సునంద, డీసీపీఓ నర్సింలు, మహిళా అధికారు లు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# అదృశ్యమైన యువకుడి అస్థిపంజరం లభ్యం

**వనపర్తి ప్రతినిధి, మార్చి 12(ప్రజా జ్యోతి):**

మహాశివరాత్రికి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి విపణగండ్ల నుంచి కొందరు వ్యక్తులతో పాదయాత్రగా వెళ్లిన యువకుడు వారి వెంట కొంత దూరం వెళ్లి తాను గ్రామానికి వెళ్ళిపోతానంటూ ఇంటికి చేరకుండా అదృశ్యమై 18 రోజుల తర్వాత యువకుడి అస్థిపంజరం బయటపడిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై కే రాణి కథన ప్రకారం వీపనగండ్ల గ్రామానికి చెందిన బండారు స్వాములయ్య కుమారుడు బండారు వీరస్వామి (35) ఫిబ్రవరి 23న శ్రీశైలం పుణ్యక్షేత్రానికి గ్రామంలోని కొందరు వ్యక్తులు పాదయాత్రగా వెళుతుంటే వారి వెంట వెళ్ళినట్లు తెలిపారు.కొంత దూరం వెళ్లిన తర్వాత వీరస్వామికి నడవ డానికి చేతకాకపోవటంతో తిరిగి గ్రామానికి వెళ్లిపోతానని వారితో చెప్పి వెనుదిరిగినట్లు ఎస్ఐ తెలిపారు.శివరాత్రి అయిపోయిన ఇంటికి తిరిగి రాని కొడుకుని గురించి పాదయాత్ర వెళ్లి వచ్చిన వ్యక్తులను తండ్రి స్వాములయ్య ఆరతీయగా అదే రోజు వీరస్వామి తమతో పాటు కొద్ది దూరం వచ్చి ఇంటికి వెళ్లి పోతానని గ్రామానికె వచ్చినట్లు వారు తండ్రికి వివరించినట్లు తెలిపారు. ఆ రోజు నుంచి తల్లిదండ్రులు బంధువులు వీరస్వామి కోసం వెతికిన ఫలితం లేకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయటంతో మిస్సింగ్ కేసుగా నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. బుధవారం ఉదయం సంపత్ రావు పల్లి శివారులోని గట్టు వద్ద మనిషి ఆనవాలున్న అస్థిపంజరం, దాని ప్రక్కనే బ్యాగు ఉండటం



చూసిన కొందరు రైతులు పోలీసులకు సమాచారం ఇవ్వటంతో ఎస్సై రాణి ఘటనా స్థలం చేరుకుని ఆస్థిపంజరం సమీపంలోనే బ్యాగ్ లో ఆధార్ కార్డు, పాన్ కార్డు, దుస్తులు లభించడంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు, ఆస్థిపంజరం వీరస్వామి దేనని కుటుంబ సభ్యులు కూడా గుర్తించినట్లు ఎస్సై.రాణి తెలిపారు. సంఘటన స్థలంలో లభించిన అస్థిపంజరాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు వివరించారు.

# ఆ విద్యార్థికి పేదరికం అడ్డురాలేదు..!

**పరిగి, మార్చి 12 (ప్రజాజ్యోతి):**

తల్లిదండ్రులు మరణించినా, నిరుపేద కుటుంబం అయినా వెనుకడుగు వేయకుండా గ్రూప్-2 పరీక్షలో సత్తా చాటాడు వికారాబాద్ జిల్లా దోమ మండలం బ్రాహ్మణపల్లి తండాకు చెందిన నేనావత్ అనిల్ బుధవారం విడులైన గ్రూప్-2 ఫలితాల్లో స్టేట్ 106 ర్యాంక్, ఎస్టీ లలో 4వ ర్యాంక్ సాధించాడు. అనిల్ ది నిరుపేద కుటుంబమైనా స్టేట్ లెవెల్లో సత్తా చాటడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ, అభినందనలు తెలుపుతున్నారు.



## ఎమ్మెల్యే సహకారంతో పాఠశాలకు డ్యూయల్ బెంచిలు

**- కృతజ్ఞత తెలియజేసిన ఉపాధ్యాయులు**



**వనపర్తి, మార్చి 12 (ప్రజాజ్యోతి):**

ఇటీవల వనపర్తి పట్టణంలోని హరిజనవాడ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తగినన్ని బెంచీలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరవనీయులు. చంద్ర శేఖర్ ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి వెంటనే స్పందించి70 డ్యూయల్ బెంచీలను స్నేహ ఫౌండేషన్ సహకారంతో బుధవారం పాఠశాలకు అందించారు. గతంలో పాఠశాలను సందర్శించిన సందర్భంగా ఇచ్చిన హామీని మరవకుండా అడిగిన వెంటనే స్పందించి విద్యార్థులకు బెంచీలను అందించినందుకుగాను ఎమ్మెల్యేకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరవనీయులు .చంద్ర శేఖర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేశారు.

## నేటి నుండి సయ్యద్ హఖాని సాహెబ్ ఉర్సు

**-ఉర్సు ఉత్సవానికి ముస్తాబైన దర్గా**



**నాగర్ కర్నూల్, జిల్లా ఈ 13 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో వెలసిన “హజరత్ ఖ్వాజ సయ్యద్ హఖాని సాహెబ్ చిస్తివ ఖాద్రి,వ మీర్జాయి”ఉర్సు ఉత్సవాలు 13 వ,తేది (గురువారం )నుండి ప్రారంభ మవతున్నట్లు దర్గా నిర్వహకులు ఒక ప్రకటన లో తెలిపారు. 13వ తేదీ (గురువారం) రాత్రి 10 గంటలకు గంధం తో పాటు దర్గాలో పుష్ప అలంకరణ,ప్రత్యేక ఖావ్వలి కార్యక్రమాలు, 14వ తేది(శుక్రవారం) దీపారాధన,ఖావ్వలి,పుష్ప అలంకరణ, 15వ, తేది (శనివారం) ఖత్మే ఫాతెహా, ఖావ్వలి,దర్గాలో చాదర్ ల సమర్పణ అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ కార్యక్రమాలు ంటాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయ ప్రదం చేయాలని నిర్వహకులు తెలిపారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**–జిల్లా టీకాల అధికారికి రవికుమార్**



నాగర్ కర్నూల్,మార్చ్ 12 (ప్రజా జ్యోతి)

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా టీకాల అధికారి డాక్టర్ కె.రవికుమార్ అన్నారు. బుధవారం బిజినపల్లి మండల పరిధిలోని లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా టీకాల అధికారి కె. రవికుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు,క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బంది,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు తమ పరిధిలోని అన్ని ఆరోగ్య కేంద్రాలలో మెరుగ్గా అందించాలని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సూచించిన విధంగా జాతీయ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అన్ని రకాల ఆరోగ్య సేవలు రోగులకు అందించాలని,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు సాధారణ పరీక్షలతో పాటు రక్త పరీక్షలు చేయాలని,చిన్నారులకు ప్రభుత్వం సూచించిన వ్యాధి నిరోధక టీకాలు వేయాలని,గర్భిణీలకు ఆసుపత్రిలోనే ప్రసవం అయ్యే విదంగా ప్రతి ఆరోగ్య కార్యకర్త,సిబ్బంది ప్రోత్సహించాలని అన్నారు.ఈ ప్రాంతంలో గిరిజన తాండాలు అధికంగా ఉన్నాయని గిరిజనులకు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగిస్తూ మెరుగైన సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.కార్యక్రమంలో లడ్డుపల్లి వైద్యులు డాక్టర్ టి.ప్రసన్న,డాక్టర్ తేజస్విని,డాక్టర్ మేఘనా రెడ్డి,డాక్టర్ నారాయణ స్వామి,బాలమణి,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు,సిబ్బంది పాల్గొన్నారు.

## వీర రెడ్డి పల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం




రాయపోల్ మార్చి 12 ప్రజా జ్యోతి

రాయపోల్ మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల లో నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు బోధన లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతుల అందజేశారు అలాగే పాఠశాల లో ఇంతకుముందు పని చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు ఇంతకు ముందు పనిచేసిన ఉపాధ్యాయులు విద్యార్థు లకు స్టూల్ బాటిల్స్‌ని అంద చేశారు గడియారంను పాఠశాలకి జ్ఞాపకంగా అందించారు ఇట్టి కార్యక్రమంలో ఎంఈఓ సత్య నారాయణ రెడ్డి పాల్గొని ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే మంచి నడవడిక నేర్చుకున్నట్లయితే భవిష్యత్ తరంలో అందరికీ ఆదర్శంగా ఉండడానికి అవకాశం ఉంటుంది విద్యార్థులందరూ చదువులో మంచి నైపుణ్యాన్ని కనబరిచి స్థానించినట్లయితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ ఇంతకుముందు పనిచేసిన ఉపాధ్యాయులను గౌరవిస్తూ మీకు తప్పకుండా మంచి పేరు తెచ్చేలా విద్యార్థులు కృషి చేస్తారని తెలిపారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ప్రవీణ్ అంగన్వాడి టీచర్ గాయత్రి సిఆర్పి యాదగిరి పంచాయతీ సెక్రెటరీ విద్యార్థుల తల్లిదండ్రులు యువకులు విద్యార్థులు పాల్గొన్నారు

## చెంచుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి జిల్లా కలెక్టర్ బతావత్ సంతోష్

నాగర్ కర్నూల్, మార్చ్ 12 ప్రజా జ్యోతి



చెంచుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు.బుధవారం దోమల పెంటలోని వన మయూరి గెస్ట్ హౌస్‌లో జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి ఆధ్వర్యంలో గవర్నర్ పర్యటన సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లను, చెంచుపెంటలలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాల పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చెంచులు అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించిందని వారికి విద్య,వైద్యం, ఉపాధి అవకాశాలు, హౌసింగ్, తాగునీరు, రహదారి సౌకర్యాల వంటి ప్రాథమిక అవసరాలను మెరుగుపరిచేందుకు వివిధ ప్రణాళికలు సిద్ధం చేసిందని కలెక్టర్ అన్నారు.అప్పాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని అప్పాపూర్,భౌరాపూర్,ఈర్లపెంట,సంగేడి,గుండాల మేడిమల్కల చెంచు పెంటలలో నివసించే ప్రజలకు కావలసిన కనీస సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు.మిషన్ భగీరథ అధికారులు చెక్ డ్యాముల నిర్మాణం త్వరత గతిన పూర్తి చేయాలని, బావులను తవ్వించాలని, పాఠశాలలలో కనీస సదుపాయాలైన నీటి వసతి, కరెంటు, విద్యార్థులు కూర్చునేందుకు బల్లలను ఏర్పాటు చేయాలనీ, చెంచు పెంటలలో ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని రెడ్కో అధికారులను సూచించారు. సమావేశంలో మెషిన్ భగీరథ ఆర్ డబ్ల్యు ఎస్, ఐ టి డి ఏ పి ఓ, గిరిజన కార్పొరేషన్, డిఆర్డి ఓ డి టి డి ఓ రెడ్కో శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నేర్చుకున్న విషయాలను నిజ జీవితంలో ప్రయోగించి,సమాజానికి ఉపయోగపడేలా చేయాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల మార్చి 12 (ప్రజాజ్యోతి ప్రతినిధి):




విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో సెమినార్లు ఎంతో ఉపయోగ కరంగా ఉంటాయని, పరిశోధనా ఆసక్తిని పెంపొందించుకుని సమాజాని కి ఉపయోగపడేలా విద్యను ఆచరణలో పెట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని మహారాణి ఆదిలక్ష్మీ దేవమ్మ ప్రభుత్వ కళాశాల నందు వృక్షజీవితం మరియు మానవ సంక్షేమంపై జీవ విజ్ఞాన దృక్పథాలు పై ఒక రోజు జాతీయ సెమినార్ నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు పుస్తకాలలో నేర్చుకునే విషయాలను నిజజీవితంలో ప్రయోగించి, సమాజానికి ఉపయోగపడేలా చేయాల న్నారు. ఇలాంటి సెమినార్లను పూర్తిగా ఉపయోగించుకుని,కొత్త విషయా లు నేర్చుకోవాలన్నారు.మొక్కలు మానవ సంక్షేమానికి అనేక విధాలుగా ఉపయోగపడతాయని,ముఖ్యంగా ఔషధ గుణాలు కలిగిన మొక్కలపై పరిశోధనలు చేయడం,కొత్త విషయాలు నేర్చుకోవడం మరియు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. మొక్కల నుండి వృద్ధి చెందే ఉత్పత్తులను శాస్త్రీయంగా పరిశోధనలు చేసి గుణాత్మకమైన ఆహారాన్ని అభివృద్ధి చేయవచ్చని తెలిపారు. గద్వాల్ నుంచి ఎస్‌బీఐ ఛైర్మన్ లాంటి గొప్ప వ్యక్తులు వచ్చినట్లు, భవిష్యత్తులో ఇక్కడి విద్యార్థులు కూడా ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని, క్రమశిక్షణతో కష్టపడి, భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల పేరును మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లి, మీరు ఇతరులకు రోల్ మోడల్‌గా నిలిచేలా కృషి చేయాలన్నారు .అనంతరం సెమినార్‌లో పోస్టర్ ప్రదర్శన చేసిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డా.స్వర్ణ లత బోటనిస్ట్, బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా, డా.ఎస్.ఖలందర్ బాషా ప్రిన్సిపాల్, డా.సుదీర్ కుమార్, సహ వ్యవస్థాపకులు బయోజెనిక్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, డా.చంద్ర శేఖర్ వ్యవస్థాపకులు చందు బయాలజీ క్లాసెస్, డా.ఎస్. కర్నాకర్ కన్వీనర్ – విభాగాధిపతి బోటనీ విభాగం, ఏ.రాధిక, ఐ.క్యూ.ఎ.సి కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్లలో ఎమ్మార్పిఎస్ నిరసన రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

**–వర్గీకరణ అమలు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తాం**

జడ్చర్ల : మార్చి 12 (ప్రజా జ్యోతి)



తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్1,గ్రూప్2,గ్రూప్3 ఫలితాలు నిలుపుదల చేసి ఎస్సీ వర్గీకరణ తర్వాతనే అమలు చేసి,మంత్రి వర్గంలో మాదిగలకు చోటు కల్పించాలనే డిమాండ్ తో ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జడ్చర్ల నియోజకవర్గ కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయం ముందు ఎమ్మార్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి బచ్చళ్ళ వినోద్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు.ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణచేయడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆర్డినేన్స్ తీసుకువస్తామని తెలంగాణాలోని యావాత్తు మాదిగ జాతి సమాజానికి ఇచ్చిన మాటను నిలుపుకోకుండా మాల లీడర్ల ఒత్తిడి మేరకే గ్రూప్ వన్ గ్రూప్ టూ గ్రూప్ త్రీ ఫలితాలను విడుదల చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విడుదల చేసిన ఫలితాలను ఎస్సీ వర్గీకరణకు అనుసంధానం చేయాలని అన్నారు,అదే విధంగా మంత్రివర్గంలో మాదిగలకు రెండు మంత్రి పదవులు కేటాయించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వాన్ని కూలగొట్టడానికి మాదిగ, ఉపకులాల ప్రజలు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.ఈ దీక్షకు మద్దతుగా మాజీ ఎంపీపీ లక్ష్మీ శంకర్ నాయక్,మున్సిపల్ వైస్ ఛైర్మెన్ సారికా రామ్మోహన్ (జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు)పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో ఎమ్మార్పిఎస్ ఎమ్మెస్పీ ఉమ్మడి జిల్లా ఇంచార్జి టైగర్ జంగయ్య మాదిగ, ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు కొంగళి నాగరాజు మాదిగ, ఖారానా వెంకటయ్య మాదిగ,జిల్లా సీనియర్ నాయకులు దగ్గుల బాల్ రాజ్ మాదిగ, కరాటే శ్రీను మాదిగ, బృందం గోపాల్ మాదిగ,కావలి సత్యం మాదిగ, లింగంపేట్ భీమ్ రాజ్ మాదిగ, ఎంఈఎఫ్ నాయకులు నర్సిములు, చర్లపల్లి కుర్మయ్య మాదిగ, గోపాల్ రావు, గొల్లపల్లి యాదయ్య మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి చెన్నకేశవులు మాదిగ, బుడగ జంగం నాయకులు కాశీం, సాంబయ్య మాదిగ, చెన్నమ్మ, ముత్యాలమ్మ ,శాంతమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నిశ్శబ్ద అంధత్వాన్ని చేదిద్దాం 52 మందికి కంటి ఆపరేషన్లు

**– జిల్లా ఉప వైద్యాధికారి ఎం.వెంకట దాస్**

**నాగర్ కర్నూల్ (టౌన్) మార్చ్ 12 ప్రజా జ్యోతి**

మానవునికి సోకే నిశ్శబ్ద అంధత్వాన్ని చేదిద్దామని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎం.వెంకట దాస్ పిలుపునిచ్చారు.ప్రపంచ గ్లకోమా వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం ప్రత్యేక కంటి చికిత్స శిబిరాన్ని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎం.వెంకట దాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక వారోత్సవాలలో వచ్చిన ప్రతి రోగికి కంటి దృష్టి పై అవగాహన పెంచాలని నీటి కాసుల వ్యాధి అనేది నిశ్శబ్దంగా అంధత్వాన్ని కలిగిస్తుందని హస్య దృష్టితో బాధపడేవారు కుటుంబ చరిత్ర మరియు 60 సంవత్సరాల కంటే ఎక్కువగా జీవించే వారు దీర్ఘకాలంగా స్థిరాయిడ్ వందలు వాడే రోగులు ఉండే వ్యాధి డయాబెటిస్ లివర్కు సంబంధించిన చికిత్స తీసుకునేవారు సంవత్సరానికి ఒకసారి కంటికి వైద్య నిపుణులతో తప్పనిసరిగా పరీక్షలు చేయించి జీవితకాలం ఆరోగ్యంగా ఉండాలని అన్నారు.ప్రత్యేకంగా నిర్వహించిన శిబిరంలో 132 మంది రోగులకు పరీక్షలు జరపగా 52 మందికి కంటి




పొరలు,కంటి శుక్లాలు ఉన్నట్లు గుర్తించి లయన్ రామ్ రెడ్డి హాస్పిటల్ ఎనుగొండకు ప్రత్యేక అంబులెన్స్ లో పంపించడం జరిగిందన్నారు. శిబిరంలో క్షేత్రాధికారి కొట్ర బాలాజీ,వీరమల్ల వెంకటస్వామి రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎడ్యుకేటర్ నరసింహ,మలేరియా అధికారి ఆర్.శ్రీనివాసులు, లేప్రోసి పారామెడికల్ అధికారి సుకుమార్ రెడ్డి, ప్రకాష్,రమేష్,సురేష్,జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రోగులు పాల్గొన్నారు.

# ఎంపీ డీకే అరుణ కు...వాల్మీకుల కృతజ్ఞతలు

**నర్వ మర్చి 12 ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్రంలో బోయ వాల్మీకిలను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని పార్లమెంట్ సమావేశంలో మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ప్రస్తావించి వాల్మికుల గలాన్ని ఢిల్లీలో వినిపించడం తో నర్వ మండల వాల్మీకి బోయలు ఎం పి డి కే అరుణ కు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం నర్వ మండల కేంద్రంలో వాల్మీకి బోయల ఆధ్వర్యంలో కృతజ్ఞత సభను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల్లో వాల్మీకి బోయలు ఎస్సీ, ఎస్టీ లుగా పరిగణించబడుతుంటే తెలుగు రాష్ట్రాల్లో (మాత్రం బోయలను వెనుకబడిన తరగతుల వారిగానే పరిగణిస్తున్నారని,వేట ప్రధాన వృత్తిగా గల బోయ వాల్మీకిలకు ఈ రోజు ఎలాంటి కులవృత్తి లేదని చెప్పడం జరుగుతుందన్నారు. గత 56 సంవత్సరాల నుండి వెనుకబాటుతనానికి గురైన వాల్మీకి బోయలను అధికారంలో అన్ని ప్రభుత్వాలు ఓటు బ్యాంకు గానే వాడుకుంటున్నాయి కాని న్యాయము చేయలేదన్నారు. కొన్ని సంవత్సరాల నుండి వాల్మీకి బోయ అప్పుడున్న ముఖ్యమంత్రిలకు ఎమ్మెల్యేలకు ఎస్టీ జాబితాలో చేర్చాలని ఎన్నో వినతి పత్రాలను ఇవ్వడం జరిగింది.కానీ ఏ ఒక్కరు కూడా స్పందించడం జరగలేదు.ప్రస్తుతము జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో మహబూబ్నగర్ ఎంపీడీకే అరుణ వాల్మీకి



బోయాల పక్షాన నిలబడి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని తమ గళాన్ని పార్లమెంటులో వినిపించడం సంతోషం అన్నారు. తెలంగాణలో 5 లక్షలకు పైగా బోయ వాల్మీకులుంటే మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలోనే అత్యధిక శాతం బోయ వాల్మీకులున్నారని స్పీకర్ దృష్టికి తీసుకువెళ్లి వివరించడం జరిగిందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చి న్యాయం చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో వాల్మీకి సంఘం మండల అధ్యక్షులు కావలి అయ్యన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల నీరజ్,జిల్లా నాయకులు సుధీర్,గడ్డం నర్సిములు, మండల నాయకులు ముమ్మలి రాములు,ఆయా గ్రామాల వాల్మీకి బోయలు హన్మంతు, వెంకటేష్,అయ్యాన్న,రాములు తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహాల దాత నర్వ దండు అయ్యన్న కు ఘన సన్మానం


**నర్వ మర్చి 12 ప్రజా జ్యోతి**

మహనీయులైన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ లాంటి మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయుటకు తన వంతు సహాయ సహకారాన్ని అందించిన విగ్రహ దాత నర్వ దండు అయ్యన్న ను వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం తూంపల్లి గోపన్ పేట్ గ్రామాల ప్రజలు శాలువాతో సన్మానించారు. విగ్రహ ఏర్పాటుకు సహాయాన్ని అడిగిన తక్షణమే ఆలోచించకుండా విగ్రహాన్ని ఇప్పిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మహనీయుల విగ్రహాలను ప్రతిష్టాపన చేయడానికి ఏ ఆలోచన లేకుండా సొంత ఖర్చులతో విగ్రహాలను ఇప్పిస్తున్నందుకు, వారి వెంటే ఉంటూ సహాయ సహకారాలు అందిస్తున్న గుడిసె వెంకటయ్య ఎంఎస్పి నారాయణపేట జిల్లా అధ్యక్షుని కి కృతజ్ఞతలు తెలుపుతూ అయ్యాన్న ను మరో అంబేద్కర్ గా అభివర్ణిస్తూ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అజ్జపాగ మాసన్న, గోపన్ పేట మాజీ సర్పంచ్ ఆంజనేయులు, దాసరి కొండన్న,గోపన్ పేట వెంకటేశ్, ఆంజనేయులు వెటర్నరీ, ట్యాంకు వెంకటన్న, ఆంజనేయులు, రాములు, శ్రీరాములు, ఎం రాజు, టీవీ9 కురుమూర్తి, సుధాకర్, తదితర గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.



# వినతి పత్రం అందజేత

**చేర్యాల ప్రజాజ్యోతి:**



చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని నాలుగవ వార్డులో అసంపూర్తిగా మిగిలి ఉన్న జాతీయ రహదారి పనులు, బాలాజీ థియేటర్ చౌరస్తా నుండి వీరభద్ర థియేటర్ వరకు ఉన్న అసలు పూర్తిగా ఉన్న డ్రైనేజీ వాటర్ రోడ్డు పైకి రావడంతో వ్యాపారస్తులతో పాటు ప్రజలు కూడా అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే జాతీయ రహదారి, డ్రైనేజీ పనులు పూర్తి అయ్యే విధంగా ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ మను చౌదరికి చేర్యాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వినతిపత్రం అందించారు.

# రాయపోల్ మండల నూతన తహసిల్దార్ శ్రీనివాస్




**రాయపోల్ మార్చి 12 ప్రజా జ్యోతి**

రాయపోల్ మండలానికి నూతన తహసీల్దారుగా శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్‌కు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం శాలువాతో సన్మానించారు రాయపోల్ తహసీల్దారుగాపనిచేసిన దివ్య కొమురవెల్లి మండలంకు బదిలీపై వెల్లారు. అలాగే కలెక్టర్ కార్యాలయంలో భూసేకరణ విభాగంలో పనిచేసిన శ్రీనివాస్ రాయపోల్ నూతన తహసీల్దారుగా బదిలీపై వచ్చారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించాలి

**– దుబ్బాక నియోజకవర్గం సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్**



**రాయపోల్ మార్చి 12 ప్రజా జ్యోతి**

దౌల్తాబాద్, ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని దుబ్బాక నియోజకవర్గ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ముబారస్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడు లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు యాదవ రెడ్డి, యాదగిరి, మాజీ ఎంపీటీసీలు తిరుపతి, దేవేందర్, నాయకులు లక్ష్మణ్, వైకుంఠం, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు

## పశువుల నీటి తొట్టిలలో నీరు ఉండేలా చూడాలి.

**– జిల్లా పంచాయతీ అధికారి డాక్టర్ జయసుధ.**



ధారూర్ మార్చి 12( ప్రజా జ్యోతి )

వేసవికాలం కాబట్టి గ్రామాలలో పశువుల దాహం తీర్చేందుకు నిర్మించిన పశువుల తొట్టిలలో ఎల్లప్పుడు నీరు ఉండేలా చూడాలని జిల్లా పంచాయతీ అధికారి డాక్టర్ జయసుధ అన్నారు.మండల పరిధిలోని కేరెల్లి చింతకుంట గ్రామాలలో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ బుధవారం నాడు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలలో ఉన్న రికార్డులను పరిశీలించారు. అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నర్సరీలను పరిశీలించారు. నర్సరీలో ఎన్ని రకాల మొక్కలు పెంచుతున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు.మొక్కలకు క్రమం తప్పకుండా నీళ్లు పెట్టాలని గ్రామాలలో పశువుల కోసం నిర్మించిన పశువుల తొట్టిలలో నిత్యం నీళ్లు ఉండేలా చూడాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయాలలో రికార్డులను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి రికార్డులను సక్రమంగా నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లా ఖాన్.గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## నూతన సిఐ కి మర్యాదపూర్వకంగా సీఐ జి వెంకట్ కి కలిసిన మండల యూత్ కాంగ్రెస్ నాయకులు



మోమిన్ పెట్ మార్చి 12 (ప్రజా జ్యోతి )

ఈరోజు నూతనంగా మన మో మిన్ పేట్ పోలీస్ స్టేషన్ కు వచ్చిన సిఐ జి వెంకట్ సర్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించడం జరిగింది ఈ కార్య క్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు సుభాష్ నాయకులు వేమా రెడ్డి బాబు నర్సింలు బందయ్యా రవీందర్ రాజు రామ్ సింగ్ రామ్ సీజ్జు రాంచందర్ ఆనందం రవి అభి సాంసంగ్ తదితరులు పాల్గొన్నారు

## కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి

బషీరాబాద్ మార్చి 12 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో బుధవారం రోజు కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారులకు బియ్యని పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ 10 సంవత్సరాలు బి ఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలించి ఒక రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేకపోయిందని మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి అన్నారు. ఎలక్షన్లో ప్రభుత్వం ఏర్పడితే తెల్ల రేషన్ కార్డు పంపిణీ చేస్తామని అన్నారు. ఆ మాట ప్రకారమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త రేషన్ కార్డులకు ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ ఉషారాణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి, సంగారెడ్డి, ఆర్ఎంపీ డాక్టర్ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ రాములు, కాజా మియా, నర్సింలు, హనుమంతు ,రాములు, గ్రామ పెద్దలు, న్యూ రేషన్ కార్డ్ లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్ శ్రీనివాస్‌ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

రాయపోల్ మార్చి 12 ప్రజా జ్యోతి



రాయపోల్ మండలానికి నూతన తహసీల్దారుగా శ్రీనివాస్ బుధవారం బాధితులు చేపట్టగా మండలంలోని కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ రాయపోల్ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్ అన్నారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాసులు పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తహసీల్దారుగా పనిచేసిన దివ్య కొమురవెల్లి మండలం బదిలీపై వెళ్లారు. అలాగే కలెక్టర్ కార్యాలయంలో భూసేకరణ విభాగంలో పనిచేసిన శ్రీనివాస్ రాయపోల్ నూతన తహసీల్దారుగా బదిలీపై వచ్చారని ఆయనను రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి ఆహ్వానం పలకడం జరిగిందన్నారు. మండలంలోని రైతులు విద్యార్థులు సమస్యల ను సత్వరమే పరిష్కరిస్తూ ఎల్లప్పుడూ మండల ప్రజలకు అధికారులు ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని అధికారులు రాజకీయ నాయకులు సమన్వయంతో పనిచేస్తూ మండలాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సిందం శేషికాంత్, సీనియర్ నాయకులు సత్తుగారి కిష్టారెడ్డి, గొల్లపల్లి మహేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు తుడుం ప్రశాంత్, పాపని నరేష్, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి తుడుం ఇంద్రకరణ్, కార్యకర్తలు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పొద్దుతిరుగుడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

**– సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి..**

తొగుట మార్చ్ 12 (ప్రజా జ్యోతి ):



మండల కేంద్రంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పొద్దు తిరుగుడు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యాన్ని విక్రయించి,ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరల 7280/- పొందాలన్నారు.రైతుల సంక్షేమానికి సొసైటీ అనేక రకాలుగా కృషి చేస్తుందని అన్నారు.కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులందరూ ధాన్యాన్ని కల్లాల వద్దనే ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకువచ్చి, అధికారులకు సహకరించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తిన పరిష్కరించడానికి తనవంతుగా కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ప్రైవేటు వ్యాపారులను నమ్మి రైతులు ఎవరు మోసపోవద్దన్నారు. తొగుట మండలంతో పాటు మిరుదొడ్డి, అక్బర్పేట్ భూంపల్లి, రాయపోల్, దౌల్తాబాద్ మండలాల నుండి రైతులు ధాన్యాన్ని తీసుకురావడం జరుగు తుందన్నారు. మంగళవారం రోజున ఒక లారీ ధాన్యాన్ని విక్రయించి మిల్లుకు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ యాదగిరి, సీఈఓ గంగారెడ్డి, రైతులు బాలేష్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. సిఐ జి వెంకట్

మోమిన్ పేట్ మార్చి 12 ప్రజా జ్యోతి)




క్షణికావేశానికిగురై ఆత్మహత్యలు చేసుకోవద్దు. విద్యార్థులు యువత మరకద్రవ్యాలకు దూరంగా ఉండాలి డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే చట్టపరమైన చర్యలు...!తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పై నిఘా పెట్టాలి గ్రామాలలో స్వచ్ఛందంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి మోమిన్‌పేట్ సీఐ జీ.వెంకట్. సైబర్ నేరగాళ్ల నుండి ప్రజలు అప్రమత్తం గా ఉండాలని, సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురి కారాదని మోమిన్ పేట్ సీఐ జీ. వెంకట్ అన్నారు. బుధవారం నూతన సీఐగా జీ. వెంకట్ బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు విలేకరుల తో పోలీస్ స్టేషన్లో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సీఐ మాట్లాడు తూ మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతు న్నాయని, బ్యాంకు అధికారులమని, రుణమాఫీ వస్తుందని, కరెంట్ బిల్లు కట్టాలని, కేవైసీ అప్డేట్ చేయాలని, విదేశాలలో మీ పిల్లలు ఉంటే వారి పేరు చెప్పి అక్కడ నేరం చేశారని చెప్పి మోసం కాల్ చేస్తారని, మీకు తెలియని లింకులు పంపిస్తే ఓపెన్ చేయవద్దు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, పిల్లల ప్రవర్తనలో ఏమైనా మార్పులు ఉన్నాయా, ఇంటికి ఏమైనా ఆన్లైన్ ద్వారా పార్సల్స్ వస్తున్నాయా ప్రతి ఒక్కటి గమనిస్తూ ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లల ప్రవర్తనలో ఏవైనా మార్పులు ఉన్నట్లు అనుమానం వచ్చిన వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని తెలిపారు. యువతీ యువకులకు గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాల బారిన పడకుండా కాపాడుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం నేరమని చెప్పారు. చిన్నచిన్న గొడవలలో సామరస్యంగా పరిష్కరించుకునేలా ప్రయత్నం చేయాలన్నారు. క్షణికావేశ నిర్ణయాల వల్ల జీవితాలు చిన్నాభిన్నమవుతాయి. ఎన్ని సమస్యలున్నా పరిష్కార మార్గాలు ఉన్నాయి. క్షణికావేశానికి వెళ్లే ముందు తమ కుటుంబం గురించి ఒక్క క్షణం ఆలోచిస్తే ఇలాంటి ఘటనలు పునరావృత్తం కావని చెప్పారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీసుల సాయం పొందాల్సి వస్తే, వెంటనే డయల్–100కు కాల్ చేయాలని చెప్పారు. విధి నిర్వహణలో తీసుకునే జాగ్రత్తలు గురించి పోలీస్ సిబ్బందికి సూచనలు చేశారు. ఎవ్వరైనా శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు.

# జర్నలిస్టుల ఆరోగ్య పథకంపై త్వరలో సమావేశం

**– టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి దామోదర్ హామీ**

శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 12:

రాష్ట్రంలో జర్నలిస్టులకు,వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పథకాన్ని పగడ్బందీగా అమలు చేసేందుకు గాను త్వరలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహిస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి.దామోదర్ రాజ నరసింహా హామీ ఇచ్చారు. బుధవారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో ప్రతినిధి బృందం అసెంబ్లీలోని ఛాంబర్ లో మంత్రి దామోదర్ రాజ నర్సింహాను కలిసి జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుపై చర్చించింది. అంతేకాకుండా వినతి పత్రాన్ని అందించింది. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, గత ఐదేళ్ళుగా రాష్ట్రంలో జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుకాక పోవడంతో జర్నలిస్టులు అనుభవిస్తున్న కష్టాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అసలే ఆర్థిక కష్టాలతో జీవితాలు కొనసాగిస్తున్న జర్నలిస్టులకు, వైద్య ఖర్చులు మరింత భారంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి జర్నలిస్టులు వైద్యం పొందే పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు.



దీనిపై స్పందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు ప్రత్యేక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కురి రాములు, రాష్ట్ర కార్యదర్శి వరకాల యాదగిరి, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు రజనీకాంత్‌తో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు ఉన్నారు.

## ఛాయా చిత్రం ఓ కళా రూపం గీతంలో ఫోటోగ్రఫీపై ఆతిథ్య ఉపన్యాసం చేసిన ఐఐటీ ప్రొఫెసర్ డాక్టర్ దీపక్ జాన్

పటాన్ చెరు/ప్రజాజ్యోతి(మార్చ్ 12)

'ఒక చిత్రం వెయ్యి పదాలకు సమానం' అనేది నానుడి. దానిని మరింత విస్తృతపరుస్తూ, ఛాయాచిత్రకళలో 'నిజాన్ని వెతుక్కుంటూ..' అనే శీర్షికన, ఐఐటీ హైదరాబాదుకు చెందిన డాక్టర్ దీపక్ జాన్ మాథ్యూ బుధవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఛాయా చిత్రకళ పై లోతైన అవగాహనను ఏర్పర చేలా సాగిన ఈ కార్యక్రమంలో, ఫోటోగ్రఫీలో వాస్తవికత యొక్క అర్థం, దాని చారిత్రక పరిణామం, ప్రామాణికత, ఫోటోగ్రఫీ, పెయింటింగ్ మధ్య దీర్ఘకాలిక పరస్పర చర్యను ఆయన వివరించారు. శతాబ్దాలుగా ఫోటోగ్రఫీ ఎలా మారిపోయిందో డాక్టర్ మాథ్యూ అన్వేషించారు. వాస్తవికత యొక్క అవగాహనలను రూపొందించి, దాని ఆవశ్యకతను తెలుపాలని అన్నారు గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) లోని మీడియా స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి, అసోసియేషన్ ఆఫ్ డిజైనర్స్ ఇండియా, ఐఐటీ హైదరాబాద్ వారు సహకారం అందజేశారు కుండల తయారీపై అవగాహన జీఎస్ హెచ్ఎస్ లోని లలిత, ప్రదర్శన కళల విభాగం కుండల తయారీపై అత్యంత ఆకర్షణీయమైన ఒకరోజు కార్యశాలను నిర్వహించింది. ఇందులో పాల్గొన్నవారికి, మట్టితో పనిచేయడం వల్ల కలిగే సృజనాత్మక, చికిత్సా ప్రయోజనాలను తెలియజేసేలా సాగింది. కుండలు మానసిక దృష్టి, ఏకాగ్రతను ఎలా



పెంచుతాయో, సృజనాత్మక ప్రక్రియకు మించి రోజువారీ జీవితంలోకి విస్తరించే ప్రశాంతతను, సద్బుద్ధిని ఎలా పెంపొందిస్తాయో ఈ కార్యశాలలో అవగతం చేశారు. చికిత్సా లక్షణాలకు ప్రసిద్ధి చెందిన కుండలు చేతులను బలపరుస్తాయని, ఒత్తిడిని తగ్గిస్తాయని, మొత్తం మీద స్వాంతనను ఇస్తాయని నిర్వాహకులు వివరించారు. బంకమట్టిని అచ్చువేసే స్పర్శ అనుభవం, ఆందోళన తగ్గించడానికి సహాయపడడమే గాక, కొంత ఉపశమనం ఇవ్వడంతో పాటు మానసిక, శారీరక చురుకుదనాన్ని పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ జోస్, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ వై.లలితా సింధూరి, కోర్సు సమన్వయ కర్త డాక్టర్ ఆదిశేషయ్య సాడే తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక విడుదల చేసిన చైర్మన్ ప్రతాప్ రెడ్డి ఆలయ ఈవో శశిధర్ గుప్తా

పటాన్ చెరు/ప్రజాజ్యోతి (మార్చ్12)

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం బొంతపల్లి వీరన్నగూడెంలో ప్రసిద్ధి గాంచిన శైవ క్షేత్రమైన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో మార్చి 19 నుండి 27 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించను న్నట్లు ఆలయ ఈవో శశిధర్ గుప్తా, ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి తెలిపారు, బుధవారం రోజు ఆలయం ప్రాగణంలో బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆలయ ధర్మ కర్తలు,ఆలయ అర్చకుల తో కలిసి



విడుదల చేశారు. సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఈ ఉత్సవాలు మార్చి 19 నుంచి 29 వరకు నిర్వహించబడతాయని తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఏటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగేందర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, వేణు, తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా బిఆర్ఎస్ నాయకుడు సందీప్ వివాహం

**– ముఖ్యఅతిథిగా హాజరైన వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



మోమిన్ పేట్(స్నేహిత ఎక్స్ ప్రెస్)

వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల కేంద్రంలో బుధవారం నాడు మోమిన్ పెట్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు దబ్బని సందీప్ కుమార్ వివాహం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది ఈ వివాహ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతోపాటు వికారాబాద్ జిల్లా నాయకులు నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి బైండ్ల విజయకుమార్ మరియు మాజీ ఎంపీపీ వసంత వెంకట్ మరియు మోమిన్పేట్ మండల అధ్యక్షులు వెంకట్ మరియు వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరై ఆశీర్వదించి పాల్గొనడం జరిగింది

## 106 కోట్లతో లక్ష్మీ నారాయణపూర్ టు మైల్వార్ డబుల్ రోడ్డుకు శంకుస్థాపన

**– ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి**



బషీరాబాద్ మార్చి 12 ప్రజా జ్యోతి

యలాల్ మండల్ అగ్గనూరు లక్ష్మీనారాయణ పూర్ నుండి బషీరాబాద్ వరకు, బషీరాబాద్ నుండి మైల్వార్ వరకు 106 కోట్ల నిధులతో డబుల్ రోడ్డు పనులకు బుధవారం రోజు తాండూర్ ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డి, స్థానిక నాయకులు అధికారుల తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కలాల్ నర్సింహులు గౌడ్ సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, మాజీ జెడ్పిటిసి దారాసింగ్,ఎం రాకేష్ మహారాజ్, వికారాబాద్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప, రాము నాయక్, డైరెక్టర్ నరేష్ రాథోడ్, సత్యం, పవన్ ఠాకూర్, శ్రీనివాస్, నరేష్ చౌహాన్, సతీష్ కుమార్, శంకర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, ఆర్ఎంపీ డాక్టర్ నర్సింలు, మాజీ ఎంపిటిసి, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ కి నియర్ నాయకులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సిఐ ని కలిసిన మండల నాయకులు



మోమిన్ పేట్ మార్చి 12 (ప్రజా జ్యోతి )

మోమిన్ పెట్ మండల్ సిఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జి వెంకట్ సిఐని మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువతో సన్మానించారు బుధవారం ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి అవాంఛన సంఘటనలు జరగకుండా చూసుకోవాలని ఆయన అన్నారు మండలంలో ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సుభాష్ పి వెంకట్ రెడ్డి మాణిక్ రెడ్డి పి కృష్ణారెడ్డి ప్రకాష్.

## నగరంలో ఎంహెచ్ఐ లీన్ మాన్యు ఫ్యాక్చరింగ్ ప్రారంభం



ముషీరాబాద్, మార్చి 12 (ప్రజా జ్యోతి) :

ప్రెసిషన్ ఇంజినీరింగ్ లో అగ్రగామిగా ఉన్న ఆజాద్ ఇంజినీరింగ్ తునికొల్లారంలో మిత్సుబిషి హెవీ ఇండస్ట్రీస్(ఎంహెచ్ఐ) ప్రత్యేక లీన్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీని ప్రారంభించినట్లు ఆజాద్ ఇంజనీరింగ్ చైర్మన్, సీఈఓ రాకేష్ చోప్దార్ బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ అత్యాధునిక కేంద్రాన్ని జపాన్ లోని ఎంహెచ్ ఐ ఎనర్జీ సిస్టమ్ జీటీసీసీ బిజినెస్ డివిజన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మసాహిటో కటావోకా తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ లతో కలసి ప్రారంభించినట్లు తెలిపారు.

## పంచలోహ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమం

కుత్బుల్లాపూర్ మార్చి 12 (ప్రజా జ్యోతి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి రాఘవేంద్ర కాలనీలో పంచలోహ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి,ఆలయ కమిటీ అధ్యక్షులు కృష్ణ రెడ్డి, చంద్ర మౌళి, శ్రీకాంత్, బాలరాజు,నారాయణ ,రాములు గౌడ్, నరేందర్ రెడ్డి, కొటేశ్వర్ రావు, పి.శ్రీనివాస్ ,సాయిలు, కృష్ణ రావు, మాధవ రెడ్డి, సుధాకర్ ,మహేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ ఆది జగద్గురు రేణుక ఆచార్యుల జయంతి వేడుకలు

సంగారెడ్డి , మార్చ్ 12, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-



జిల్లావీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోతిరెడ్డిపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల శ్రీ సీతారామ శ్రీ శివ ఆంజనేయ క్షేత్రంలో శ్రీశ్రీశ్రీ ఆది జగద్గురు రేణుక ఆచార్యుల జయంతి వేడుకల బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ శ్రీ శ్రీ రేణుక ఆచార్యుల చిత్రపటానికి వేదమంత్రాలతో పూజలు నిర్వహించి, పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లింగబలిజ సమాజం ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ పాటిల్ మాట్లాడుతూ శివజీవైక్యమును బోధించే విద్యలో రమించేవారు వీర శైవులు అన్నారు. ప్రవర్యామి భవి త్రుంశ్య శృణు తజ్జన వక్రమం శ్రీ మద్రేవణ సిద్ధస్య కొల్లిపాకి పురొత్తమే సోమేశ్వర లింగాజ్జ నన మావాస: కదళిపురే. ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో లివీరశైవ ధర్మ గ్రంథం సిద్ధాంత శిఖామణి ఉండాలని అలాగే ప్రతి రోజూ పారాయణం చేయాలని, అలాగే తమ వ్యాపార సముదాయాల్లో వీరశైవ ధర్మ ఆది గురువు రేణుకా చార్య చిత్ర పటం ఉండాలని అందరినీ సవినయంగా కోరుతున్నాం. అలాగే ప్రతి గ్రామంలో రేణుకా చార్య జయంతి వేడుకలు జరుపు కోవాలని మరియు రాష్ట్ర ప్రభుత్వం కూడా అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర సంఘం ద్వారా కోరుతున్నాం అన్నారు. ఆది గురువులు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని, సనాతన ధర్మాన్ని నిలబెట్టుకోవాలని ఆయన అందరినీ కోరారు. వీరశైవుడంటే వీరత్వానికి ప్రతీక అన్నారు, సమాజంలో వీరశైవ ధర్మానికి ఒక ప్రత్యేకతా ఉందనేనా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లింగ బలిజ సమాజం గౌరవ అధ్యక్షులు ధనుంజయ, జిల్లా కోశాధికారి గోవ్ రాజు, నాయకులు రామప్ప, అశోక్ బాబు , సంగం ఉప కోశాధికారి శివకుమార్, ఉపాధ్యక్షులు రాజేశ్వర స్వామి, అశోక్ రాజు, సంగీ శెట్టి, మరియు గౌరవ సలహాదారులు ఎన్ శివకుమార్ , అడ్వకేటగారు మల్లేశం, సలహాదారులు చంద్రశేఖర్ శెట్టి మల్లికార్జున్ ప్రభు లింగం కార్యదర్శులు గౌలిశ్వర్ అమర్నాథ్, సదా శివుడు, మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి వినీత, ఉపాధ్యక్షురాలు వీరమణి, శారద మరియు పరమేశ్వరయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**– చేవెళ్ల మున్సిపాలిటీలో అర్హులకు తెల్లరేషన్ కార్డులు అందజేసిన ఎమ్మెల్యే**

చేవెళ్ల మార్చి 12(ప్రజా జ్యోతి):



అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు అందజేస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రజా పాలనలో భాగంగా చేవెళ్ల మున్సిపాలిటీకి చెందిన 114 మంది లబ్ధిదారులకు మంజూరైన నూతన రేషన్ కార్డులు రేషన్ బియ్యం స్థానిక నేతలతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ దశలవారీగా అమలు చేస్తామని తెలిపారు. అందులో భాగంగా చేవెళ్ల మున్సిపాలిటీలో అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డు అందజేశానన్నారు. రేషన్ కార్డు రానివారు ఎవరు ఆందోళన చెందవద్దని ఇది నిరంతర ప్రక్రియ అని రేషన్ కార్డ రాని వారు తిరిగి అప్లై చేసుకోవచ్చని సూచించారు. ప్రతి గ్రామంలో ఎంతమంది అరువులు ఉంటే అన్ని కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు అందిస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన కొనసాగుతుందని ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, ఎమ్మార్వో కృష్ణయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగి రెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, మార్పల్లీ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ దావాల్గారి గోపాల్ రెడ్డి, షాబాద్ దర్శన్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూకన్న గారి లక్ష్మారెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, పడాల జనార్దన్, మహేందర్ ముదిరాజ్, పొట్ట దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పి సీఈఓ కృష్ణారెడ్డి ఆకస్మిక సందర్శన తనిఖీ అధికారులతో సమీక్ష సమావేశం

యాచారం, మార్చి 12 (ప్రజాజ్యోతి):



మండల పరిధిలోని కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లోనూ, ఉపాధి హామీ పనుల నిర్వహణలోనూ ఎక్కడా జాప్యం వహించవద్దని జెడ్పి సీఈవో కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం సీఈఓ ఆకస్మికంగా మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ఉపాధి హామీ పనులు పన్నుల వసూళ్ళు ఇతర పలు అంశాలను తనిఖీ చేశారు. అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి అధికారుల ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనుల్లో జాబ్ కార్డు కలిగిన కూలీలందరినీ భాగస్వాములు చేయాలని సూచించారు. ఉపాధి హామీ పనుల వద్ద కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం కూలీలకు పనులు కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదే అని పనుల్ని వేగవంతం చేయాలన్నారు. గ్రామాల్లో వేసవి దృష్ట్యా మంచినీటి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని సూచించారు. పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం అర్ధాంతరంగా నిలిచిపోయిన సమావేశ మందిరాన్ని ఆయన పరిశీలించారు. సమావేశంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఎంపీఓ శ్రీలత, ఏపీవో లింగయ్య ఇతర అధికారులు ఉన్నారు.

# మొదటి మహిళా సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలిగా బానుక నర్మద.

- ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గున్న ఎంపీ ఈటెల రాజేందర్ , mla శ్రీగణేష్ , సీఈఓ మధుకర్ నాయక్ , బోర్డు ప్రసిడెంట్ నంజుండేశ్వర్

**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ .12 (ప్రజా జ్యోతి )**




సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మొదటి మహిళా సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలిగా భానుక నర్మద మల్లికార్జున్ బాధ్యతల స్వీకరణ బుధవారం ఉదయం 11 గంటలకు కంటోన్మెంట్ బోర్డు మీటింగ్ హాల్ లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి పార్ల మెంట్ సభ్యుడు ఈ టెల రాజేందర్ స్థానిక కంటోంమ్నెట్ నియోజక వర్గం శ్రీ గణేష్, కంటోంమ్నెట్ బోర్డు ప్రసిడెంట్ నంజుండేశ్వర్‌లు ముఖ్య అతిధులుగా పాల్గున్నారు ఈనేపథ్యం లో కంటోంమ్నెట్ బోర్డు సీఈఓ మధుకరనాయక్ కంటోంమ్నెట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలుగా భానుక నర్మద మల్లికార్జున్ తో ప్రమాణ స్వీకారం చేయిం చారు ఈ సందర్బంగా ఎంపీ ఈటెల రాజేందర్ , శ్రీగణేష్, ప్రసిడెంట్ నంజుండేశ్వర్ కార్పొరేటర్ కొంతం దీపికా లు ఆమెను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు ప్రమాణ స్వీకారం సందర్బంగా బీజేపీ జండాలతో కార్యకర్తలు అభిమానుల నృత్యాల బారి ర్యాలీ తో ఓపెన్ టాప్ జీప్ లో ఈటెల రాజేందర్ తో కలిసి ఆమె కంటోంమ్నెట్ బోర్డు కు చేరుకున్నారు, ఈ కార్యక్రమానికి పెద్దసంఖ్యలో అభిమానులు , కార్యకర్తలు , బంధువులు , పార్టీ శ్రేణులు , తరలివచ్చారు. ఈ కార్యక్రమమంలో బీజేపీ నాయకులు వంశతిలక్ ,శ్రీనివాస్ , పిట్ల నగేష్ , ఆకుల నగేష్ ,రాకేష్ , రాయల్ కుమార్ , బీజేపీ శంకర్ , అనురాధ , లతోపాటు వివిధ పార్టీల నాయకులూ ,అభిమానులు పాల్గున్నారు .

# పేదోళ్ల సొంతింటి కలను నెరవేరుస్తాం షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

- నందిగామ మండలం అప్పారెడ్డిగూడెంలో ఇందిరమ్మ ఇళ్ళకు శంకుస్థాపన
- సొంతింటి కల సాకారం అవుతుందంటూ గ్రామస్తుల ఆనందం
- కార్యక్రమానికి హాజరైన మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్

**నందిగామ, మార్చ్ 12(ప్రజాజ్యోతి):**



పేదోళ్ల సొంతింటి కలను ప్రభుత్వం సాకారం చేయబోతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గంలోని నందిగామ మండలం అప్పారెడ్డి గూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు పైలట్ ప్రాజెక్టు కింద బుధవారం స్థానిక ఎమ్మెల్యే శంకర్ శంకుస్థాపన చేశారు. కొత్తూరు, నందిగామ ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఎం శివ శంకర్ గౌడ్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ లబ్ధిదారులతో కలిసి భూమి పూజ నిర్వహించారు అనంతరం గడ్డపారతో మట్టిని తవ్వారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మీడియాతో మాట్లాడుతూ.. రానున్న మూడు, నాలుగేళ్లలో రాష్ట్రంలోని పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే శంకర్ చెప్పారు. నియోజకవర్గానికి 3,500 ఇండ్లు చొప్పున నిర్మిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ సంక్షేమ పాలన చూసి ఓర్వలేకే తమపై విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. రానున్న నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి పేదవాళ్ల సొంతింటి కలను నేరవేరుస్తామని ఇదివరకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేర్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి ఎదురు చూసిన తమకు ప్రభుత్వం ఎంతో ఆర్థిక సహకారాన్ని అందజేసేందుకు ముందుకు రావడం తమ అదృష్టమని అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తాము ఎల్లవేళలా రుణపడి ఉంటామని లబ్ధిదారులు హర్షం ప్రకటించారు.

# ఆధ్యాత్మిక సేవలో ఇఫ్తార్ విందు ఓ భాగం బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్

- షాద్ నగర్ చౌరస్తా మజీదులో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న వై. రవీందర్ యాదవ్
- బీఆర్ఎస్ నాయకుడు పల్లె శ్రీనివాస్ రెడ్డి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం పట్ల హర్షం
- హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

**నందిగామ, మార్చ్ 13(ప్రజాజ్యోతి):**



ముస్లిం సోదరుల పవిత్ర మాసమైన రంజాన్ ఉపవాసాలను పురస్కరించుకొని, మతాలకతీతంగా ఇఫ్తార్ వింధు లను ఏర్పాటు చేయడం సామాజిక సేవలు ఒక భాగమని బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ అభిప్రాయపడ్డారు. బుధవారం షాద్ నగర్ చౌరస్తాలోని మజీద్ వద్ద చిల్కమర్రి మాజీ సర్పంచ్ పల్లె శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సంస్కృతి అంటేనే మత సామరస్యాలకు ప్రతిక అని, ముస్లిం సోదరులు రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం ఇఫ్తార్ వింధు లను ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. అల్లా దయవల్ల అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతు లతో ఉండాలని, ముఖ్యంగా రైతులు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచులు మోబిన్ ఘోరీ, అశోక్, మచ్చేందర్, రంగయ్య గౌడ్, చందు నాయక్, చంద్రశేఖర్, రంగయ్య, సాయి యాదవ్, మాజీ కౌన్సిలర్లు చింటూ, వెంకట్రాంరెడ్డి, జూపల్లి శంకర్, నాయకులు వీరేశం గుప్తా, నక్కల వెంకటేష్ గౌడ్, రఘుపతి రెడ్డి, మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), బిలాల్, పర్వేజ్, అజహార్, సాధక్, చిలకమర్రి ఆనంద్, మహబూబ్, రహమత్ అలీ, అబ్బాస్, మినాజ్ తదితరులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# కల్హేర్:కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలి'. డిఆర్డిఓ. బాలరాజ్




**కల్హే ర్. 12. మార్చి ప్రజా జ్యోతి..**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు తప్పనిసరిగా పనులు కల్పించాలని అడిషనల్ డీఆర్డీఓ బాలరాజ్ ఆదేశించారు. కల్హేర్ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలు ఉపాధి హామీ క్షేత్ర సిబ్బందితో సమావేశం నిర్వహిం చారు. మండలంలో జరుగుతున్న పనుల గురించి పూర్తి వివరాలు ఆధారంగా తెలుసుకున్నారు. ఉపాధి హామీ కూలీలకు ఎండ తీవ్రత ను బట్టి సడలింపు ఇవ్వాలని.. పనులు నిర్వహిస్తున్న స్థలంలో త్రాగునీటి సౌకర్యం ప్రథమ చికిత్స అందుబాటులో ఉండేటట్లు అధికారులు క్షేత్రస్థాయి సిబ్బంది సూచనలు చేశారు. నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో రమేష్ బాబు, పంచాయతీ సెక్రటరీలు పలు ప్రభుత్వ ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా వికలాంగుడికి వీల్ చైర్ అందించిన విశ్వకర్మ కాలనీ మహిళలు






**కుత్బుల్లాపూర్ మార్చ్ 12(ప్రజా జ్యోతి)**

సూరారం డివిజన్ విశ్వకర్మ కాలనీలో మహిళా దినోత్సవం సందర్భంగా విశ్వకర్మ కాలనీ సమాఖ్య అధ్యక్షురాలు బెజ్జంకి లత ,కాలనీ ప్రెసిడెంట్ కె.శ్రీనివాస్ రెడ్డి సెక్రటరీ సదానందం చేతుల మీదుగా పుట్టుకతో వికలాంగుడైన ఒక 25 సంవత్సరాల అబ్బాయి కి వీల్ చైర్ అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ మహిళలు మాట్లాడుతూ మహిళా దినోత్సవ సందర్భంగా ఒక వికలాంగుడికి మా వంతు సహకారంగా వీల్ చైర్ అందించడం చాలా సంతోషకరమని అన్నారు. అనంతరం మహిళలను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు. కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అలాగే మహిళలని గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు మానస, సరిత, లత నిర్మల, సామ్రాజ్యం, సుధా , మహిళలు వారితోపాటు కాలనీవాసులు వాసు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


## వధూవరులను ఆశీర్వదించిన బిజెపి నాయకులు గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి



కుత్బుల్లాపూర్ మార్చ్ 12(ప్రజా జ్యోతి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి చర్లపల్లి ఎస్ ఎన్ కన్వెన్షన్‌లో గుఱ్రాల వారి వెడ్డింగ్ సెలబ్రేషన్‌లో వధూవరులను ఆశీర్వదించిన బిజెపి నాయకులు గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి మరియు మురళి కృష్ణ యాదిరెడ్డి వెంకట చారి మహేందర్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శామీర్ పేట్ చెరువులో ఓ వ్యక్తి మృతదేహం లభ్యం





శామీర్ పేట్ , మార్చి 12

శామీర్ పేట్ పెద్ద చెరువులో ఓ వ్యక్తి మృతదేహం లభ్యం అయింది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం సాయంత్రం 6 గంటలకి శామీర్ పేట చెరువులో ఒక గుర్తు తెలియని వ్యక్తి పడి చనిపోయి పైకి తేలి కనబడుతున్నాడని పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి విచారించగా ఇట్టి వ్యక్తి పేరు భీమనాతి రాజ శివకుమార్ (37) ఇందిరమ్మ కాలనీ బహదూర్ పల్లిఅని తెలిపారు. ఇట్టి వ్యక్తి ఈ నెల 8న డ్యూటీ కి వెళ్లి ఇంటికి తిరిగి రాకపోవడంతో మరుసటి రోజు అతని భార్య అయిన లక్ష్మి దుండిగల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు కింద నమోదు చేశారు. ఆర్థిక ఇబ్బందుల వలన షామీర్పేట్ చెరువులో పడి ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమికంగా తెలుస్తుందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు షామీర్పేట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కర్నూల్ మార్కెట్ ను సందర్శించిన చేవెళ్ల మార్కెట్ కమిటీ సభ్యులు

- చేవెళ్ల మార్కెట్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం
- చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్

చేవెళ్ల మార్చి12(ప్రజా జ్యోతి):



చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ ను అభివృద్ధి చేసేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ తెలిపారు. బుధవారం మార్కెట్ కమిటీ సభ్యులతో కలిసి ఏపీలోని కర్నూల్ వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించారు. అక్కడ అవలంభిస్తున్న విధానాలు,మార్కెట్ పద్ధతులు, రైతులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి అధికారులు, స్థానిక వ్యాపారులను అడిగి తెలుసుకున్నారు. ఆ ప్రాంతంలో పండించే పంటలు, పాటించే పద్ధతుల గురించి రైతుల నుంచి వివరాలు సేకరించారు.ముఖ్యంగా దళారీల ప్రభావం, పంటలకు లభించే మద్దతు ధర, మార్కెటింగ్ సదుపాయాలపై ఆరా తీశారు. అనంతరం మార్కెట్‌లో మిల్లెట్, జొన్నలు, పెసలు ఇతర ధాన్యాల వ్యాపారం ఎలా జరుగుతుందో పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేవెళ్ల మార్కెట్ అభివృద్ధికి కర్నూల్ మార్కెట్ మాదిరిగా నూతన మార్గదర్శకాలను అమలు చేసే అవకాశాలు పరిశీలించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్‌తో పాటు వైస్ చైర్మన్ రాములు, డీసీసీ ఉపాధ్యక్షుడు పడాల రాములు, డైరెక్టర్లు కృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి, మల్లేష్, సుదర్శన్ గౌడ్, సత్య నారాయణ, యాది రెడ్డి, నరేందర్, జనార్ధన్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# LRS దరఖాస్తుల వేగవంతమైన పరిష్కారం ఇంటి పన్ను వసూలుపై కలెక్టర్ ఆదేశాలు



సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు బుధవారం మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, స్కీమ్ లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో లేఅవుట్ల రెగ్యులరైజేషన్ కోసం ప్రజలు దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో, వాటిని త్వరగా పరిశీలించి తగిన విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎల్‌ఆర్‌ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నవారికి ఫోన్ కాల్ చేసి రెగ్యులరైజేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలియజేయాలనీ అన్నారు.ఈ నెల 31లోపు పూర్తి ఫీజు చెల్లించిన వారికి 25% రిబేట్ వర్తిస్తుందని స్పష్టమైన సమాచారం అందించాలని తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, టాంటాం ద్వారా ప్రచారం నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ప్రయోజనం కలిగేలా వేగంగా సమస్యలు పరిష్కరించి, రెగ్యులరైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలి. ఇంటి పన్ను (హౌస్ టాక్స్) - ప్రాపర్టీ టాక్స్ 100% వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయ వనరులను మెరుగు పరిచేందుకు పన్నుల వసూలు అత్యంత కీలకమని తెలిపారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించి, పన్నుల వసూళ్లు పూర్తిగా చేయాలని సూచించారు. ఇంటి పన్ను (హౌస్ టాక్స్) - ప్రాపర్టీ టాక్స్ వసూలు చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పట్టణం, గ్రామంలో 100% పన్ను వసూలు చేయాలనే లక్ష్యంగా పన్ను వసూలు చేయాలనీ తెలిపారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీరాజ్ అధికారి సాయిబాబా, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలి

- పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి
- విశ్వవిద్యాలయ బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ కేటాయించాలి
- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్

చేవెళ్ల మార్చి 12(ప్రజా జ్యోతి):




అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఏబీవీపీ చేవెళ్ల నగర శాఖ ఆధ్వర్యంలో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్ మాట్లాడుతూ... వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి కృషిచేయాలన్నారు. గత సంవత్సర బడ్జెట్ లో 7శాతం నిధులు కేటాయించి పూర్తిగా విడుదల చేయలేదన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో బడ్జెట్లో 12-13శాతం నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రం లో 90శాంతం విద్యార్థులు బిసి ,ఎస్ సి,ఎస్ టి, విద్యార్థులేనని, ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ పై ఆధార పడి ఉన్నారని సుమారు 8వేల కోట్లు పెండింగ్ లో ఉన్నయన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులు కట్టలేక విద్యార్థులు చదువులు ఆపేస్తున్నారన్నారు. యూనివర్సిటీల్లో స్వీయ ఆర్థిక స్వావలంబన పేరుతో ఇబ్బడి ముబ్బడిగా ఫీజులు పెంచి విద్యార్థుల రక్తం తాగుతున్నారన్నారు. అలాగే గురుకులాలు, డిగ్రీ ,ఐటిఐ కళాశాలలు పక్కా భవనాలు లేవని. రాష్టంలో 11 విశ్వవిద్యాలయాల్లో మంజూరైన టీచింగ్ పోస్టులు 2878 ఉంటే కేవలం 753 మంది మాత్రమే టీచింగ్ ఫ్యాకల్టీ పనిచేస్తున్నరని 70శాతం ఖాళీలతో కాలం వెళ్లదీస్తున్నాయన్నారు. 3 స్పెషలైజ్డ్ యూనివర్సిటీల్లో 50శాతం ఖాళీలు దర్శనమిస్తున్నాయన్నారు. విసి లను నియమించి చేతులు దులుపుకున్న ప్రభుత్వం యూనివర్సిటీ లకు సంబంధించి కీలక నిర్ణయాలను తీసుకునే పాలకమండళ్ళను నియమించలేదన్నారు. రాష్ట్రంలో 149 డిగ్రీ కళాశాలల్లో 4059 టీచింగ్ పోస్టులు ఐటిఐలో 2598 టీచింగ్ పోస్టులు ఖాళీఉన్నాయని, వృత్తి విద్యా కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు,జూనియర్ కళాశాలల్లో ఇప్పటికి గెస్ట్ లెక్చరర్లే దిక్కన్నారు. ఈ బడ్జెట్ లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించి పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ ను విడుదల చేయాలన్నారు. విద్యా రంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్ ను వాటి బడ్జెట్ మేరకు పెంచాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థి ,నిరుద్యోగులు ప్రభుత్వాన్ని ఉపేక్షించని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్, శివ, సంధ్య, పూజిత, తదితరులు పాల్గొన్నారు.

# సమాజం గర్వించేలా విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి సిఐ లిక్కి కృష్ణంరాజు

**– పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు దిశానిర్దేశం**

యాచారం, మార్చి 12 (ప్రజాజ్యోతి):

పది పరీక్షలు రాసే విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చిన సరే విద్యార్థులు కృంగిపోకుండా భవిష్యత్తులో నిలదొక్కుకునేలా మెరుగైన ఉన్నత చదువులు అభ్యసించాలని సిఐ లిక్కీ కృష్ణంరాజు అన్నారు. కుర్మిద్ద జడ్పీ హై స్కూల్లో పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న పదవ తరగతి విద్యార్థులతో హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ సిఐ కృష్ణంరాజు ప్రత్యేకంగా సమావేశమై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవడం వల్లే అనుకున్న సక్సెస్ సాధిస్తారని అన్నారు. ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయిలోనే ఉన్నతమైన లక్ష్యాలను కలిగి ఉండాలని ఈ దిశగా ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించేలా కష్టపడి కాకుండా ఇష్టంతో చదవాలని సూచించారు. ప్రాముఖ్యంగా విద్యార్థులు ఉన్నత విద్యా





భ్యాసంలో ప్రయత్నిస్తూ ఉన్నతంగా చదువుతూ ఉంటే ఏదో ఒకచోట విజయం లభిస్తుందని అన్నారు. టీచర్లు, తల్లిదండ్రులు, సమాజం గర్వించేలా విద్యార్థులు పరీక్షల్లోను ఉన్నతంగా రాణించాలన్నారు. అనంతరం పోలీసులను టీచర్లు సన్మానించారు. కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.


# యెన్కెపల్లిలో ఎల్లమ్మ తల్లి అమ్మవారి ఆలయం విగ్రహ ప్రతిష్ఠాపన

**– అంగరంగ వైభవంగా మహిళలు ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించారు**
**– యెన్కెపల్లి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న పావని బోనం**
**– చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి**
**– చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్ స్వామి**

మొయినాబాద్ మార్చ్ 12 (ప్రజా జ్యోతి )

మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో ఎల్లమ్మ తల్లి అమ్మవారి ఆలయం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం అంగరంగ వైభోగంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు, ఈ ఎల్లమ్మ తల్లి అమ్మవారి ఆలయం దాత ఎల్గని మహేష్ గౌడ్ , సతీమణి జ్ఞాపకర్థం, మహేష్ గౌడ్ మాట్లాడుతూ... గ్రామాలలో దేవతల గుడిలు మంచిగా ఉంటే మంచి వర్షాలు పాడిపంటలు సమృద్ధిగా పండుతాయని, ఎల్లమ్మ గుడి కోసం సుమారుగా 65 లక్షల నుండి 70 లక్షల వరకు సొంత డబ్బులతో అమ్మవారి దేవాలయం నిర్మించడం జరిగింది, కుటుంబ సభ్యులు, బోనాల ఉత్సవాలలో చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే, కే ఎస్ రత్నం, మాజీ సర్పంచ్ కొత్తపల్లి అమర్నాథ్ రెడ్డి,ఎల్గని కృష్ణ గౌడ్, సత్యనారాయణ గౌడ్, రమేష్ గౌడ్, రవి గౌడ్, శివ గౌడ్, అల్లం వెంకటేష్ గౌడ్, అల్లం సత్యనారాయణ గౌడ్, సంగం రమేష్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కావలి రమేష్, సంగం వినాయక రావు, అల్లం శేఖర్ గౌడ్,అల్లం హరీష్ గౌడ్, అల్లం సాయి కిరణ్ గౌడ్, హనుమాన్ యూత్ సభ్యులు ఎల్లమ్మ తల్లి దగ్గర మూడు రోజుల నుండి భక్తులకి ఏ లోటు లేకుండా అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు, ఈదుల కంటి రాముస్వామి.... ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా అన్నదాన కార్యక్రమం చేస్తున్నారు, ఇందులో యెన్కెపల్లి బిఆర్ఎస్ పార్టీ







అధ్యక్షులు పెంద్యాల శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు కుమ్మరి రాము ,కావాలి ప్రేమ్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు న్యాలటి రాజేష్, ముదిగొండ సురేష్, కావలి సుభాష్ ముదిరాజ్, ముదిగొండ సురేష్ యాదవ్,నరసింహా రాజు గౌడ్, యాదగిరి యాదవ్, నరేందర్ రెడ్డి, నేర్గం రాజు, పెంద్యాల రఘు,పెంటర్ అమర్, కావలి దర్శన్, ప్రభాకర్ రెడ్డి, కుమ్మరి ప్రవీణ్, వడ్ల వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఆడపడుచులు, తదితరులు పాల్గొన్నారు,

# పక్కదారి పట్టిన పిడిఎస్ రేషన్ బియ్యం తక్కువ ధరకు కొనుగోళ్ళు ఎక్కువ ధరలకు అమ్మకాలు

**– అక్రమంగా 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలింపు**
**– రేషన్ బియ్యం అదుపులోకి తీసుకున్న పోలీసులు**
**– చింతపట్ల శివారులో అనుమానాస్పదంగా వాహన తనిఖీ**

యాచారం, మార్చి 12 (ప్రజాజ్యోతి):

పేద ప్రజల ప్రజా పంపిణీ వ్యవస్థ రేషన్ బియ్యం ప్రైవేట్ వ్యాపారస్తుల చేతుల ద్వారా పక్కదారి పడుతున్నాయి. సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు చింతపట్ల శివారులో బుధవారం ఉదయం 4:30 గంటలకు అశోక్ లీలాండ్ వాహనం పెట్రోలింగ్ పోలీసులకు అను మానాస్పదంగా కంటపడినట్లు పేర్కొన్నారు. సదరు వాహనాన్ని నిలిపివేసి తనిఖీలు చేయగా వాహనంలో 30ప్లాస్టిక్ సంచుల్లో 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం వాహన డ్రైవర్ వివరాలను పరిశీలించగా కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లికి చెందిన ఏదుల్ల నర్సింహా (34) గా గుర్తించినట్లు పేర్కొన్నారు. అయితే పరిసర గ్రామాల్లో తక్కువ ధరలకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి పెద్ద మొత్తంలో పోగైన బియ్యాన్ని ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నట్లు పేర్కొ



న్నారు. ప్రధానంగా ఇటుక బట్టీల్లో పనిచేసే వారికి అధిక డబ్బులకు పిడిఎస్ బియ్యాన్ని విక్రయించి అధిక మొత్తంలో ఆక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ అవుతున్న రేషన్ బియ్యం అక్రమంగా తరలించడం ప్రజల్ని, ప్రభుత్వాన్ని మోసం చేయడమే అన్నారు. వ్యక్తితో పాటు వాహనాన్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు స్పష్టం చేశారు.

## జిల్లా పరిషద్ పాఠశాలలో కనీస సౌకర్యాలు ఉండాలి

**– స్పందన కన్స్ట్రక్షన్ వారి ఆధ్వర్యంలో టాయిలెట్స్ నిర్మాణం**



మొయినాబాద్ మార్చ్ 12 (ప్రజా జ్యోతి )

మొయినాబాద్ మండల పరిధిలోని కనకమామిడి గ్రామంలోని జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలో గతంలో టాయిలెట్స్ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందికి గురయ్యారు. నిత్యం విద్యార్థులు టాయిలెట్స్ కోసం బయటకి వెళ్లే పరిస్థితి ఏర్పడింది. విద్యార్థుల టాయిలెట్స్ సమస్యతో తీవ్రంగా ఇబ్బంది పడిన పాఠశాల యాజ మాన్యం మరియు గ్రామస్థులు అనేక ప్రయత్నాలు చేసారు. ఈ సమయంలోనే స్పందన కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ వారు గ్రామంలో విద్యార్థుల భాధలను తెలుసుకొని పాఠశాలలో టాయిలెట్స్ నిర్మించడానికి ముందుకొచ్చారు. దాదాపుగా 20లక్షలు ఖర్చుపెట్టి నూతన టాయిలెట్స్ ను నిర్మించారు. బుధవారం నాడు టాయిలెట్స్ ను విద్యార్థుల కొరకు అందుబాటులో తీసుకొచ్చారు. స్పందన కన్స్ట్రక్షన్ మేనేజింగ్ డైరెక్టర్ గుణశేఖర్ మరియు మండల విద్యాధి కారులు కలిసి నూతన టాయిలెట్స్ భవనన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారి గ్రామం కోసం ఆలోచించి తమ తరాల విద్యార్థుల కోసం టాయిలెట్స్ నిర్మించిన స్పందన కన్స్ట్రక్షన్ మరియు వారి సిబ్బందికి పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు మరియు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటయ్య, హమీద్, మాజీ సర్పంచ్ పట్లోల జనార్ధన్ రెడ్డి స్పందన కన్స్ట్రక్షన్ సూపర్వైసర్ నరేష్, పంచాలింగల శ్రీకాంత్, ఆలూరి మహేష్ యాదవ్, మైసని హరి, తొంట శ్రవణ్ కుమార్, మల్ రెడ్డిగారి సందీప్ రెడ్డి, గోవింద్ సాయి రెడ్డి, ఆలూరి ప్రవీణ్ యాదవ్, ముత్తని రవి మరియు తదితరులు పాల్గొన్నారు.

## అజీజ్ నగర్ పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి

**– ఉప తహసీల్దార్ వినతి పత్రం అందజేత**

మొయినాబాద్ మార్చ్ 12 (ప్రజా జ్యోతి )



మొయినాబాద్తహసిల్దార్ కార్యాలయం ముందు అజిత్ నగర్ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇల్లు కేటాయిం చాలని ధర్నా నిర్వహించి, ఉప తహసిల్దార్ వినతి పత్రం ఇచ్చిన సిపిఎం నాయకులు, ఈ ధర్నా కార్యక్రమం సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ అధ్యక్షతన జరిగింది ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్ హాజరై మాట్లాడుతూ అజీజ్ నగర్ రెవెన్యూ పరిధిలోని డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పేదల కోసం నిర్మించారని పేదలకు ఇవ్వడంలో ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం వహిస్తు న్నారని ఇది సరి అయింది కాదన్నారు స్థానిక ఎమ్మార్వో గారు ప్రత్యేక చొరవ తీసుకొని విద్యుత్ సప్లై, మంచినీటి సదుపాయం కల్పించాలని అన్నారు పేదల కోసం నిర్మించిన ఇళ్లను పేదలకు కేటాయించకుండా జాప్యం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించకోక తప్పదు కాబట్టి ప్రభుత్వ ఉన్నతాధికారులు వెంటనే పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ మొయినాబాద్ మండల కన్వీనర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్, సిపిఎం చేవెళ్ల డివిజన్ కమిటీ సభ్యులు ప్రభుదాస్, అరుణ్ కుమార్, శ్రీనివాస్, ట్రాన్స్పోర్ట్ యూనియన్ సిఐటియు మొయినాబాద్ మండల అధ్యక్షులు గోపాల్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు ఈ ధర్నాలో పాల్గొన్నారు